## పుష్పపల్లకిపై సీతారాములు



బంగారుపాళ్యం, మార్చి 26 ప్రభాతవార్త: బంగారుపాళ్యం బ్రహ్మణవీధిలో వెలసిన శ్రీ సీతారామ లక్ష్మణ హనుమంత దేవాలయ సంప్రోక్షణ ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం పుష్పపల్లకిపై సీతారాముల ఉత్సవమూర్తులను వుంచి గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. అంతకు ముందు గణపతి ప్రార్థన, వసంతోత్సవాలతో పాటు ఉత్సవమూర్తులకు పంచామృత అభిషేకం అర్చకులు కార్తీక్‌శివం చేపట్టారు. వివిధ పుష్పాలు, విద్యుత్ దీపాలతో అలంకరించిన పుష్పపల్లకిపై సీతారాముల ఉత్సవమూర్తులను వుంచి మంగళ వాయిద్యాల నడుమ బాణసంచా పేల్చుతూ ఊరేగింపు చేపట్టారు. ఈ ఊరేగింపులో మాజీ జడ్పీ ఛైర్మన్ కుమార్‌రాజా, మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి, ఆలయ ధర్మకర్త రామయ్య, ఉప సర్పంచ్ కామరాజు, ఆలయ కమిటీ సభ్యులు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
30 ఏళ్ల ప్రస్థానం వార్త వార్షికోత్సవం 1996 - 2026

## హంటర్ ఇక లేదు

-పోలీస్ శాఖలో విశేషసేవలు

తిరుపతి, మార్చి 26 ప్రభాతవార్త:





తిరుపతి జిల్లా పోలీస్ శాఖ లో సుదీర్ఘకాలం విశిష్ట సేవలం దించిన డాగ్ "హంటర్" అనారోగ్య కారణాలతో మృతి చెందింది. జిల్లా పోలీస్ శాఖ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ డి.శ్రీనివాసరావు సిబ్బంది కలిసి హంటర్‌కు ఘనంగా పుష్పాంజలి ఘటించి అంతిమ నివాళులు అర్పించారు. ఎర్రచందనం అక్రమ రవాణా కేసుల గుర్తింపులో "హంటర్" విశేష ప్రతిభ కనబరిచి, పోలీస్ శాఖకు అమూల్యమైన సేవలు అందించింది. 2016లో హైదరాబాద్ మోయినాబాద్‌లోని ౹౹గితి కేంద్రంలో శిక్షణ పొందిన హంటర్, తన సేవల కాలమంతా నిబద్ధత, కర్తవ్యనిష్ఠతో విధులు నిర్వర్తించి శాఖకు గౌరవాన్ని తీసుకొని రావడం జరిగింది. గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో పోరాడుతూ, వైద్య చికిత్స పొందుతూ వచ్చిన హంటం చివరగా ప్రాణాలు కోల్పోయింది.

## ఉమ్మడి చిత్తూరుజిల్లాలో

# అదనంగా మరో ఏడు అసెంబ్లీలు




### అదనంగా మరో ఏడు అసెంబ్లీలు
### -కొత్తగా వచ్చే అవకాశమున్న నియోజకవర్గాలపై ఆసక్తి

ప్రభాతవార్త-తిరుపతి: లోక్‌సభ, అసెంబ్లీ సీట్ల పెంపు దిశగా కేంద్రం కసరత్తు చేస్తుండటంతో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో అదనంగా మరో ఏడు అసెంబ్లీ స్థానాలు ఏర్పడే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే 14 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా రానున్న మూడేళ్ళలో మరో ఏడు స్థానాలు కలసి 21కి పెరిగే అవకాశాలు ఉన్నాయి. పస్తుత బడ్జెట్ సమావేశాల్లో సం బంధిత రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టే అవకా శాలపై రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది.

**- 2011 జనాభా లెక్కలే ప్రాతిపదిక**

నియోజకవర్గాల పునర్విభజనను భౌగోళిక విస్తీర్ణం కాకుండా జనాభా ప్రాతిపదికగా చేపట్టే అవకాశం ఉంది. ఇందుకోసం 2011 జనాభా లెక్కలను ఆధారంగా తీసు కునే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. 2026 తర్వాత డిలిమిటేషన్‌పై ఉన్న రాజ్యాంగ పరిమితులు సడలనున్న నేపథ్యంలో ఈ ప్రక్రియ వేగవంతం కానుంది.

**-మహిళలకు 33 రిజర్వేషన్?**

మొత్తం స్థానాల్లో కనీసం 33 శాతం మహిళలకు రిజర్వ్ చేసే విధానం అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. జనాభా లెక్కల మేరకు చంద్రగిరి, తిరుపతి ,పలమనేరు, మదనపల్లె, నియోజక వర్గాలు జనాభా లెక్కల మేరకు మహిళలకు కేటాయిం చటం ఖాయంగా కనిపిస్తోంది. మహిళలకు దక్కే అవకాశం ఉంది.

**-చిత్తూరు జిల్లాలో భారీ మార్పులు?**

ఈ పరిణామాల నేపథ్యంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ప్రస్తుతం ఉన్న 14 అసెంబ్లీ నియోజకవర్గాలకు అదనంగా మరో 7 స్థానాలు ఏర్పడి మొత్తం సంఖ్య 21కి చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**-పాత సమితీ కేంద్రాలే ఆధారం?**

మండల వ్యవస్థకు ముందు ఉన్న 19 పంచాయతీ సమితుల ఆధారంగా కొత్త నియోజకవర్గాల రూపకల్పన జరిగే అవకాశాలు ఉన్నాయని సమాచారం. అదనంగా మరో 2 కేంద్రాలను చేర్చి మొత్తం 21 నియోజకవర్గాలు రూపొందించే అవకాశం ఉందని అంచనా.

**- కొత్తగా వచ్చే అవకాశమున్న నియోజకవర్గాలు:**

తిరుపతి రూరల్ / రేణిగుంట
పుత్తూరు
బంగారుపాళ్యం,
పులిచెర్ల / పాకాల
వాయల్పాడు
బి. కొత్తకోట
కార్వేటినగరం లేదా మరో కేంద్రం

అయితే రాజకీయ సమీకరణాలు, జనాభా పంపిణీ, భౌగోళిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని కొన్ని మార్పులు చోటు చేసుకునే అవకాశాలు ఉన్నాయని అధికారులు సూచిస్తున్నారు.

## కుప్పం ప్రజలకోసం
# నిలబడతాం..రుణపడి ఉంటాం

### సిఎం సతీమణి నారా భువనేశ్వరి
### - చెప్పి వెళ్లడం కాదు.. అభివృద్ధి మరింత ముందుకు !!
### - ప్రజల నమ్మకం మా కుటుంబంపై ఉంది



కుప ్పం, మార్చి 26 ప్రభాతవార్త

ఎనిమిదిసార్లు ఎమ్మెల్యేగా నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా సిఎం చంద్రబాబునాయుడును గెలిపించిన కుప్పం ప్రజలకోసం తాము నిలబడతామని, కుప్పం ప్రజలకు రుణపడి ఉంటామని సిఎం చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి పేర్కొన్నారు. గురువారం రామకుప్పం మండలం బళ్ల గ్రామంలో ప్రజలనుద్దేశించి ఆమె ప్రసంగించారు. తాము అభివృద్ధి గురించి చెప్పి వెళ్లడం కాదని అభివృద్ధి మరింత ముందుకుసాగుతుందని పేర్కొన్నారు. ప్రజల నమ్మకం తమ కుటుంబంపై ఉందన్నారు. కుపా ్పనికి సిఎం చంద్రబాబు మేలు చేస్తారన్నారు. సిఎం చంద్రబాబు ఎన్నికల సమయంలో కుప్పానికి రాకున్నా ప్రజలు ఆయనను నమ్మి ఓట్లేసి గెలిపిస్తున్నారని అది కుప్పం కుప్పం ప్రజల గొప్పతనం అని పేర్కొన్నారు.

కుప్పం ప్రజలకోసం కృష్ణాజలాలు :

కుప్పం ప్రాంతంలో సాగు, తాగునీటి అవసరాల కోసం సిఎం చంద్రబాబు కృష్ణాజలాలు తీసుకువచ్చారన్నారు. దివంగత ఎన్టీఆర్ తెలుగుగంగ ప్రాజెక్టు తీసుకువస్తే సిఎం చంద్రబాబు శ్రీశైలం నుంచి కుప్పంకు వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి హంద్రీ-నీవా కాలువల ద్వారా కృష్ణాజలాలు తెచ్చారన్నారు. కుప్పం ప్రాంతంలో అన్ని చెరువులు నిండేలా సిఎం చంద్రబాబు చర్యలు చేపట్టారన్నారు. కుప్పానికి 23 దాకా పరిశ్రమలు వస్తున్నాయని పేర్కొన్నారు. యువత బాబు వస్తే జాబ్ వస్తుందని ఓట్లేశారన్నారు. కుప్పంలో ఏర్పాటుకానున్న పరిశ్రమల ద్వారా యాభైవేల దాకా ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామంలో ఫ్యాక్టరీలు రావాలంటే ఇబ్బంది అన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లల ఉద్యోగాల కోసం ఆలోచించాలని సూచించారు. కుప్పంలో మహిళల కోసం అలీప్ సంస్థ ద్వారా శిక్షణ ఇచ్చి మహిళల్ని పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. అలాగే స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ద్వారా యువతకు తగు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పక్కా ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. గ్రామాల్లో ప్రజలకు అవసరమైన రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, తాగునీటి వసతికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వవిప్, కడ పిఏసి ఛైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, కడ పి.డి. వికాస్ మర్మత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు, టిడిపి జిల్లా అధ్యక్షుడు షణ్ముగంరెడ్డి, ప్రధాన కార్యదర్శి సునీల్‌కుమార్ చౌదరి, టిటిడి డైరెక్టర్ వైద్యం శాంతారాం, ఎపిఐఐసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్, ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు, గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ మునస్వామి, టిడిపి మండల అధ్యక్షుడు వెంకటరమణ, స్థానిక నేతలు పాల్గొన్నారు.

# వెలుగులోకి వైద్యశాఖ అక్రమాలు



### - అవినీతిపై ఫిర్యాదులు అందడంతోనే డిఎంహెచ్‌ఓకు పోస్టింగ్ ఇవ్వని ప్రభుత్వం

చిత్తూరు, మార్చి 26 ప్రభాతవార్త: జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో గత ఏడాది కాలంగా జరిగిన అక్రమాలు ఒక్కొక్కటి ప్రస్తుతం వెలుగులోకి వస్తున్నాయి. జిల్లా వైద్యఆరోగ్యశాఖలో భారీ ఎత్తున అవినీతి అక్రమాలు జరిగాయని డైరెక్టర్ ఆఫ్ హెల్త్‌కు ఫిర్యాదులు అందడంతోనే ప్రస్తుతం ఇక్కడ విధులు నిర్వహిస్తున్న డిఎంహెచ్‌ఓను ఇక్కడి నుండి బదిలీ చేసి మరెక్కడ పోస్టింగ్ ఇవ్వకుండా ఉన్నత శాఖకు రిపోర్టు చేయాల్సిందిగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం. వైద్యశాఖలో ఎఎన్‌ఎంలు, సచివాలయ ఎఎన్‌ఎంలు, మేల్ హెల్త్ అసిస్టెంట్ల బదిలీ పోస్టింగ్స్‌లో భారీ అక్రమాలు జరిగాయని, ఈ బదిలీ పోస్టింగ్స్‌లో డిఎంహెచ్‌ఓ కార్యాలయ అధికారులకు భారీ ఎత్తున ముడుపులు అందాయని ప్రస్తుతం వైద్య ఉద్యోగులు పేర్కొంటున్నారు. జిల్లా వ్యాప్తంగా 54 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు వుండగా వీటి పరిధిలో 151 మేల్ హెల్త్ అసిస్టెంట్ల పోస్టులు వున్నాయి. అయితే జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో ప్రస్తుతం 51 మంది మేల్ హెల్త్ అసిస్టెంట్లు మాత్రమే అందుబాటులో వున్నారు. మిగిలిన 100 మేల్ హెల్త్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా వున్నాయి. అవసరం వున్న పిహెచ్‌సిల్లో ప్రస్తుతం అందుబాటులో వున్న మేల్ అసిస్టెంట్లకు పోస్టింగ్ ఇవ్వాల్సివున్న డిఎంహెచ్‌ఓ కార్యాలయ అధికారులు ఒకే పిహెచ్‌సి పరిధిలో ఇద్దరు మేల్ అసిస్టెంట్లను ముడుపులు తీసుకుని పోస్టింగ్స్ ఇచ్చినట్లు ప్రస్తుతం వైద్యశాఖ వర్గాలు పేర్కొంటున్నాయి. జిల్లాలో వున్న 54 పిహెచ్‌సిల పరిధిలో ప్రతి పిహెచ్‌సికి ఒకొక్క మేల్ హెల్త్ అసిస్టెంట్‌ను నియమించి వుంటే ప్రస్తుతం ఇలాంటి ఆరోపణలు వచ్చేవి కావు. ఒకే పిహెచ్‌సిలో ఇద్దరు ముగ్గురు మేల్ హెల్త్ అసిస్టెంట్లను నియమించడం, కొన్ని పిహెచ్‌సిలకు మేల్ హెల్త్ అసిస్టెంట్ పోస్టులు వున్నప్పటికీ అక్కడ వారిని నియమించకపోవ డంపై ఈ బదిలీల్లో వైద్యశాఖ అధికారులకు భారీ ముడుపులు అం దాయని ఆరోపణలు వస్తున్నాయి. అలాగే ఎఎన్‌ఎం, సచివాలయ ఎఎన్‌ఎం బదిలీ కౌన్సెలింగ్‌లో సైతం అభ్యర్థుల నుండి పెద్ద మొ త్తంలో డబ్బులు తీసుకుని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు బదిలీ ఉత్తర్వులు ఇచ్చినట్లు ఆరోపణలు వున్నాయి. సచివాలయ ఎఎన్‌ఎంల బదిలీలు సాక్ష్యాత్తు జిల్లా రెవెన్యూ అధికారి ఆధ్వర్యంలో జరిగినప్ప టికీ ఆయనను సైతం తప్పుదోవ పట్టించి డిఎంహెచ్‌ఓ కార్యాలయ అధికారులు ముడుపులు తీసుకున్న వారికి అవసరమైన ప్రదేశాల్లో పోస్టింగ్స్ ఇచ్చారు. ఈ వ్యవహారంపై డిఆర్‌ఓకు ఒక్కరోజులోనే స్పష్టత రావడంతో సచివాలయ ఎఎన్‌ఎంలకు మరోసారి కౌన్సెలింగ్ నిర్వహించి వారు కోరుకున్న ప్రాంతాలకు పోస్టింగ్స్ ఇచ్చారు. అయితే అంతకు ముందు జరిగిన బదిలీ కౌన్సెలింగ్‌లో అక్రమాలపై డిఆర్‌ఓ దృష్టి సారించలేదు. అలాగే సచివాలయ ఎఎన్‌ఎంల బదిలీల సమయంలో డిఎంహెచ్‌ఓ కార్యాలయ ఇవన్ సెక్షన్‌లో విధులు నిర్వహిస్తున్న ఓ జూనియర్ అసిస్టెంట్ ఫోన్‌పే నెంబర్‌కు బదిలీల ముడుపులు సొమ్ము బారీగా వచ్చింది. ఇతని ద్వారాలో డిఎంహెచ్‌ఓ కార్యాలయ అధికారులు ఆ సొమ్ము చేరేది. ఈ విషయం బహిర్గతం కావడంతో కలెక్టర్ సైతం ఆగ్రహించి ఆ జూనియర్ అసిస్టెంట్‌ను కొద్ది రోజుల పాటు కలెక్టరేట్‌కు డిప్యుటేషన్ వేశారు. ఆపై డిఎంహెచ్‌ఓ కార్యాలయ అధికారులు ఈ వ్యవహారంను సర్దుబాటు చేసి మళ్ళీ అతనిని డిఎంహెచ్‌ఓ కార్యాలయంకు తెచ్చుకున్నారు. డిఎంహెచ్‌ఓ కార్యాలయంలో గత ఏడాది కాలంగా ప్రతి పనిలోనే అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు వస్తున్నాయి.

### 1న డిఎంహెచ్‌ఓ డాక్టర్ నాగ శశిభూషణ్ బాధ్యతలు స్వీకరణ

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా నియమితులైన డాక్టర్ నాగ శశిభూషణ్‌రెడ్డి నవంబర్ 1వ తేదీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుతం డిఎంహెచ్‌ఓగా నియమితులైన డాక్టర్ నాగ శశిభూషణ్‌రెడ్డి కర్నూలు జిల్లా డిఎంహెచ్‌ఓ కార్యాలయంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయనను పదోన్నతిపై చిత్తూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా ప్రభుత్వం బదిలీ చేసింది. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి ఎక్కడ పోస్టింగ్ కేటాయించకపోవడంతో ప్రధాన కార్యాలయంకు వెళ్ళి రిపోర్టు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## జనగణన పూర్తిగా ఆన్‌లైన్

### జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

తిరుపతి కలెక్టరేట్ మార్చి 26 ప్రభాతవార్త :



.జనగణన ను ఎన్నికల నిర్వహణ మాదిరిగానే సమర్థవంతంగా, క్రమ బద్ధంగా అందరూ భాగస్వామ్యం అయి బాధ్యతగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జనగణన ద్వారా ప్రజల సంక్షేమం అనే లక్ష్యంతోజనగణన-2027లో భాగంగా హౌస్‌లిస్టింగ్ !! హౌసింగ్ సెన్సస్ ఫీల్డ్ ట్రైనర్లకు తిరుపతి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో డిఆర్‌ఓ నరసింహులు తో కలిసి జిల్లా కలెక్టర్ మరియు ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ పాల్గొన్నారు.. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జనగణన ను ఎన్నికల నిర్వహణ మాదిరిగానే సమర్థవంతంగా, క్రమబద్ధంగా అందరూ భాగస్వామ్యం అయి బాధ్యతగా నిర్వహించాలని తెలిపారు. దాదాపు 15 సంవత్సరాల విరామం తరువాత నిర్వహించబడుతున్న ఈ జనగణన లో పలు కీలక మార్పులు వచ్చాయన్నారు. ముఖ్యంగా, ఈసారి జనగణన పూర్తిగా ఆన్‌లైన్ యాప్ ఆధారంగా నిర్వహించబడుతుందని, దీంతో ఫీల్డ్ సిబ్బందిపై పని భారం గణనీయంగా తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు డైట్ కాలేజ్ లెక్చరర్ సుధారాణి ఎస్జీఎస్ ఆర్ట్స్ కాలేజ్, తిరుపతి ఉదయ్, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ రమాదేవి, స్టాటిస్టికల్ ఆఫీసర్ రాజమోహన్ రెడ్డి, ఫీల్డ్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు
## జాయింట్ ఆపరేషన్

**టోల్ ప్లాజాల వద్ద విస్తృత వాహన తనిఖీలు**
**పోలీస్, ట్రాన్స్పోర్ట్, అగ్నిమాపక శాఖల సంయుక్త చర్యలు**

తిరుపతి, మార్చి 26 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు నేతృత్వంలో పోలీస్ శాఖ, ట్రాన్స్పోర్ట్ మరియు అగ్నిమాపక శాఖలు సంయుక్తంగా విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈరోజు మార్కాపురంలో జరిగిన విషాద ఘటనను దృష్టిలో ఉంచుకొని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు చెన్నై-విజయవాడ, తిరుపతి-చెన్నై, తిరుపతి-విజయవాడ జాతీయ రహదారుల ఏర్పేడు టోల్ ప్లాజా, వడమాలపేట టోల్ ప్లాజా ప్రాంతాల్లో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు, ట్రావెల్స్ బస్సులు మరియు సుదూర ప్రయాణ వాహనాలు లక్ష్యంగా విస్తృత తనిఖీలు నిర్వహించారు. డ్రైవర్ల పని తీరు అగ్నిమాపక పరికరాలు ఉన్నాయా లేదా, ప్రమాదకర వస్తువులు ఉన్నాయా, అనే అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

# బిడ్డను చంపిన కసాయితల్లి



సత్యవేడు, మార్చి 26 ప్రభాతవార్త: సత్యవేడు మండలంలోని ఎన్ఆర్ అగ్రహారం గ్రామంలో ఓ కసాయి తల్లి ఐదు నెలల తన కన్న బిడ్డ జోషియాను గొంతు నులిమి చంపిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. ఆకలితో తల్లి పాల కోసం ఏడుస్తున్న పాపను బుజ్జగించాల్సిన కన్నతల్లి కోపానికి గురై కర్కసంగా చంపి కాటికి చేర్చింది. సత్యవేడు సీఐ మురళీనాయుడు ఇచ్చిన సమాచారం మేరకు గురువారం ఉదయం సత్యవేడు మండలం ఎన్ఆర్ అగ్రహారం గ్రామంలో అద్దె గదిలో కాపురం ఉంటున్న వెంకటేశులు(32) తన ఐదు నెలల ఆడబిడ్డ జోషియాను తన భార్య, బిడ్డ కన్న తల్లి హేమావతి(28) చంపినట్లు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు సీఐ మురళీనాయుడు, ఎస్ఐ సాయినాథ్‌చౌదరి లావణ్య బృందంతో సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సమాచారం ఇవ్వడంతో క్రైమ్ బ్రాంచి ఫోరెన్సిక్ ల్యాబ్ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టి ఆధారాలు సేకరించారు. ఈ విచారణలో సత్యవేడు మంలం ఎన్ఆర్ అగ్రహారం గ్రామంలో వెంకటేశ్వరులు, హేమావతి దంపతులు అద్దె గదుల్లో ఐదు నెలలుగా నివసిస్తున్నారు. వీరికి ఐదు సంవత్సరాల కుమారుడు రుతిక్, ఐదు నెలల జోషియా ఇరువురు పిల్లలు, వీరితో పాటు ఇంట్లో వెంకటేశులు తండ్రి బాలయ్య ఉండేవారు. వివాహమైనప్పటి నుంచి హేమావతికి మానసిక స్థితి సరిగా లేకపోవడంతో నిత్యం కోపానికి గురై ఇంట్లో సామాగ్రిని పగులగొడుతూ ఉండేది. వెంకటేశులు సత్యవేడు పట్టణంలోని ఇటుక తయారీ పరిశ్రమలో సూపర్‌వైజర్‌గా పని చేసేవాడు. తండ్రి బాలయ్య కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం 6 గంటలకు వెంకటేశులు అతని తండ్రి బాలయ్య పని నిమిత్తం వెళ్లారు. పని చేస్తున్న వెంకటేశులకు తన భార్య వద్ద నుంచి ఫోన్ వచ్చింది. ఫోన్‌లో తన భార్య హేమావతి తన కన్న బిడ్డ ఐదు నెలల జోషియా ఏడుస్తుండడంతో కోపానికి గురైన తాను చంపేసినట్లు తెలపడంతో అక్కడికక్కడే ఆవేదనకు గురై కుప్పకూలాడు. వెంటనే ఇంటికి చేరుకుని చూడగా అప్పటికే మరణించిన తన ఐదు నెలల పసిబిడ్డను చూసి కన్నీరు మున్నీరయ్యాడు. తదనంతరం కుటుంబస్తుల సహాయంతో పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని తన భార్యపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఐదు నెలల పసికందుకు కన్నతల్లి చంపడంతో బంధువులు, స్థానికులు నిర్ఘరానికి గురయ్యారు. రెవెన్యూ అధికారులు పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం జోషియా మృతదేహాన్ని సత్యవేడు సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఈ హత్య కేసుపై మరింత సమగ్ర విచారణ చేసి హంతకురాలు హేమావతిని కస్టడీకి తీసుకుని కోర్టులో హాజరు పరచనున్నట్లు సీఐ తెలిపారు.

# ఇంతకు తొండమాన్‌పురం పురావస్తు శాఖదా? టిటిడిదా?

### అసైన్‌మెంట్ పొలం యజమాని వివరణతో కొత్త సందేహం

(ప్రభాతవార్త-శ్రీకాళహస్తి రూరల్)

శ్రీకాళహస్తి మండలం తొండమనాడు లోని ప్రస్తుతం టిటిడి పర్యవేక్షణలో ఉన్న ఆలయానికి సంబంధించి రోడ్డు నిర్మాణంలో తమ స్థలమే వదులుకు న్నామని అసైన్‌మెంట్ భూములు కల్గిన బొజ్జల వెంకటరామారెడ్డి ప్రభాత వార్తకు తెలిపారు. సర్వేనెంబర్ 161/1కి సంబంధించి తమ వద్ద పూర్తి రికార్డులున్నాయని వివరించారు. ఈ భూముల తమ పూర్తీకుల అనుభవం లో ఉండినవి, 2001 జనవరి 22న తన తండ్రి బొజ్జల వెంకట్రామిరెడ్డి నా తొబుట్టువు టి.చెంచుమాధవి పేరున రిజిస్ట్రేషన్‌చేసారని తరువాత ఆమె నుంచి తన భార్య బి.ధనలక్ష్మి కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసు కున్నట్లు వివరించారు. ఈ భూములకు సంబంధించి భూరికార్డులు 1బి,వెబ్‌ల్యాండ్, 10-1 అడంగళ్ రికార్డులున్నాయని వివరించారు.



ఆలయం వద్ద నిర్మించిన రోడ్డులో నష్టపోయినట్లు చెబుతున్న బాధితుడు

ఎఫ్‌ఎంబి కూడా ఉన్నాయని వివరించారు. తాము తమ భూములకు సంబంధించి అన్ని రికార్డులను సమర్పించగా పరిశీలించిన రెవెన్యూ అధికారులు 2025లో వ్యవసాయభూముల నుంచి మార్పు చేసి రికార్డులు అందించారన్నారు. ఈ భూములకు సంబంధించి 1961లోని ఎస్‌ఎల్ఆర్ అధికారులు స్పష్టంగా రికార్డుల్లో పేర్కొన్నారన్నారు. ఎవరైనా ఆర్‌టిఐ ద్వారా సమాచారం తీసుకోవచ్చునని తెలిపారు.

అలయం భూములు పురావస్తుశాఖ పరిధిలోనివా?

అంతేకాక ఆయన మరో అంశాన్ని కూడా తెలిపారు. తమ పొలం సర్వేనెంబర్ 161-6లోని మొత్తం విస్తీర్ణం 4.64 ఎకరాలు మినహా ఆలయం చుట్టూ ఉన్న ఖాళీ స్థలం కళ్యాణకట్ట, టిటిడి కళ్యాణ మండపం, గ్రామ సచివాలయం, ఆలయం ముందు సుమారు వంద ఇళ్ళు పురావస్తుశాఖ పరిధిలోనిది అని వివరించారు. అయితే ఇక ఆలయ భూముల్లో సిమెంటు రోడ్డును పంచాయతీ తీర్మానం మేరకు నిర్మించారు. పంచాయతీ పరిపాలకులు అన్ని పరిశీలించి అనుమతించిన తరువాతనే రోడ్డు నిర్మించారు. అయితే ఈ రోడ్డు నిర్మాణంలో తమకు సంబంధించిన స్థలం కూడా కొంత మేరకు నష్టపోయామని వివరించారు. దానికి తమకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించలేదని వెంటకరామిరెడ్డి వివరించారు. ఏదీ ఏమైతేనేమి 'ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయం' అభివృద్ధి పథంలో నడవటానికి మంచి రోజులు వచ్చాయని చెప్పవచ్చు. ఇదో శాటిలైట్ గ్రామంగా మారనుంది.




# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ఎన్టీఆర్

## సిఎమ్ సతీమణి నారా భువనేశ్వరి

రామకుప్పం, మార్చి 26 ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు ప్రజల గుండెల్లో చిరుస్థాయిగా నిలిచిపోయారని ఆయన కుమార్తె నారా భువనేశ్వరి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో దివంగత ఎన్టీఆర్ కాంస్య విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను. పేదల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టారని కొనియాడారు. పేదలకు పట్టెడు అన్నం పెట్టేందుకు రూ 2కే కిలో బియ్యం పథకం పెట్టిన మహనీయుడు అన్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. మహిళలకు ప్రత్యేకంగా పద్మావతి మహిళా యూనివర్సిటీ స్థాపించారు. డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి మహిళల ఆర్థిక అభివృద్ధికి బాటలు వేశారన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారు. మగవారితో సమానంగా మహిళలకు ఆస్తిలో హక్కు కల్పించి రిజర్వేషన్లు కల్పించారు. ఆటో సర్కిల్ వద్ద కూటమి నేతలు, కార్యకర్తలు, యువత మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి గజమాలతో నారా భువనేశ్వరికి స్వాగతం పలికారు. అక్కడ నుంచి పోలీస్ స్టేషన్ సర్కిల్ వరకు పాదయాత్ర చేసి ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని ప్రారంభించారు. మణీంద్రం పంచాయతీలోని మినీ పార్క్, ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు, టిడిపి జిల్లా అధ్యక్షుడు షణ్ముగం రెడ్డి, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం,పి కె ఎమ్ యు డా డాక్టర్ సురేష్ బాబు, ఏపీఐఐసి డైరెక్టర్ ప్రేమ్ కుమార్,, టిటిడి సభ్యుడు శాంతారామ్, ఏఎంసీ చైర్మన్ జిఎం రాజు, రాష్ట్ర నేతలు మునస్వామి, నారాయణ చారి, మండల అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆనంద రెడ్డి, కార్యదర్శి కామరాజు నాయక్, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు నరసింహులు, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు కృష్ణ నాయక్, మాజీ సర్పంచులు సీతాపతి, రామ్మూర్తి , చిన్నకృష్ణ, చలపతి, విశ్వనాథ్, రవిరెడ్డి, మహమ్మద్ రఫీ, రఘు, అవినాష్, శంకరాచలం,ఆదిల్, బాలరాజు, సుబ్రి, కృష్ణారెడ్డి మంజునాథ్, సురేష్, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా నేత రవి కుటుంబానికి భువనమ్మ పరామర్శ

శాంతిపురం, మార్చి 26 ప్రభాతవార్త



మండలంలోని గుండిశెట్టిపల్లి గ్రామంకు చెందిన ఐటిడిపి జిల్లా అధికార ప్రతినిధిగా పనిచేసిన రవికుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. గురువారం సిఎం చంద్రబాబునాయుడు సతీమణి, ఎన్టీ ఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువ నేశ్వరి రవికుమార్ ఇంటికివెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. రవి భార్యను ఓదార్చారు. సిఎం చంద్రబాబునాయుడు తప్పక ఆదుకుంటారని పేర్కొన్నారు. ఇలాంటి సమయ లలోనే ధైర్యంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌చైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా చైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు, జిల్లా టిడిపి అధ్యక్షుడు షణ్ముగంరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, టిడిపి మండల అధ్యక్షుడు ఉదయ్‌కుమార్, కార్మిక బోర్డు సభ్యుడు విశ్వనాథనాయుడు, సర్పంచ్ జనార్దనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నారా భువనమ్మచే అన్నక్యాంటీన్ ప్రారంభం

శాంతిపురం, మార్చి 26 ప్రభాతవార్త



మండల కేంద్రమైన శాంతిపురంలో నూతన ంగా నిర్మించిన అన్న క్యాంటీన్‌ను సిఎం చంద్రబాబుసతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి ప్రారంభించారు. ఈ సందర్భంగా భువనమ్మ స్వయంగా పేదలకు ఆహారాన్ని వడ్డించారు. కార్యక్రమంలో ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌చైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా చైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు, జిల్లా టిడిపి అధ్యక్షుడు షణ్ముగంరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, టిడిపి మండల అధ్యక్షుడు ఉదయ్‌కుమార్, కార్మిక బోర్డు సభ్యుడు విశ్వనాథనాయుడు, సర్పంచ్ జనార్ధనరెడ్డి, నేతలు ఎల్.జయరాంరెడ్డి, చంద్ర, మణి, గిరి, శేఖర్, జయరాంరెడ్డి, మణి, రాజేంద్ర, నాగరాజు, రాజు, గోవిందరాజులు, మురళి, రమేష్, అనసూయ, సుగుణమ్మ, శ్యామలమ్మ, చంద్రకళ, దాము, ఎంపిడిఒ పిఆర్ కుమార్, తహశీల్దార్ ప్రకాష్‌బాబు, రవినాయక్, స్వాతి పాల్గొన్నారు.

## విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలు సాధించాలి

కుప్పం, మార్చి 26 ప్రభాతవార్త




విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలు సాధించాలని కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ పూర్వవిద్యార్థి, హెచ్‌పి ఎంటర్‌ప్రైజెస్ సీనియర్ క్లౌడ్ డెవలపర్ కిరణ్, గ్లాక్సో సంస్థ లీడ్ ఇంజనీర్ వీరరెడ్డి కురుకుండా సూచించారు. కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్(అటానమస్)లో గురువారం ఐటి, కంప్యూటింగ్ టెకా ్నలజీలో ఆధునిక విధానాలపై జాతీయ సదస్సు జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడారు. విద్యార్థులు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు అందిపుచ్చుకుని భవిష్యత్తు అవకాశాల గురించి అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్‌బాబు మాట్లాడుతూ విద్యార్థులు ఉద్యోగావకాశాలకోసం శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. ఈసందర్భంగా దేశంలోని వివిధ విద్యా సంస్థల విద్యార్థులు, అధ్యాపకులు పరిశోధన పత్రాలు సమర్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ భాస్కరన్, హెచ్ఒడిలులోకేష్,రవీంద్రకుమార్,గణనమూర్తి, జ్యూరీ సభ్యులు,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్‌చే అన్నక్యాంటీన్‌కు విరాళం

**కుప్పం, మార్చి 26 ప్రభాతవార్త** పేదల ఆకలి తీర్చుతున్న అన్నక్యాంటీన్‌కు కుప్పం లయన్స్ క్లబ్ తరపున పదివేల రూపాయల విరాళాన్ని లయన్స్‌క్లబ్ సలహాదారు మహేష్ అన్న క్యాంటీన్ సిఇఒ వంశీధర్‌కు అందజేశారు. ఈసందర్భంగా సిఇఒ మాట్లాడుతూ కొత్త సలహా కమిటీ ఏర్పాటైన తర్వాత అన్న క్యాంటీన్‌లో నాణ్యమైన ఆహారం అందేలా చూపుతున్న చొరవ అభినందనీయమన్నారు.



కార్యక్రమంలో సలహామండలి చైర్మన్ వేలు, కౌన్సిలర్ సోమశేఖర్, లయన్స్‌క్లబ్ సభ్యులు సెల్వం, జయరాంనాయుడు, షరీఫ్, కమిటీ సభ్యులు వరలక్ష్మి, శోభ, సిద్ధు, సూపర్‌వైజర్ మంజు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దలతో నవమి వేడుకలు ప్రారంభం

గంగాధర నెల్లూరు, 26 మార్చి ప్రభాతవార్త:



మండలంలో వెలసిన శ్రీ సీతారామాంజనేయ భజన మందిరాలలో శ్రీరామనవమి సందర్భంగా వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయాలకు రంగులు దిద్ది విద్యుత్ దీపాలంకరణతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. శుక్రవారం ఉదయం ఉత్సవమూర్తులకు ప్రత్యేక అభిషేకాలు పుష్పఅలంకరణ సేవ చేసి భక్తులకు దర్శన భాగ్యంతో పాటు హారతి పానకం ప్రసాదాలు భక్తులకు అందజేస్తారు. అనంతరం ఆలయ మండపంలో సీతారాముల కళ్యాణాన్ని వేద పండితుల ఆగమ శాస్త్రం ప్రకారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం హరికథ కాలక్షేపాలతో పాటు మధ్యాహ్నం రాత్రి అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. రాత్రికి ప్రత్యేక పుష్పాలతో అలంకరించి పుష్ప పల్లకిపై శ్రీ సీతారాములను ప్రతిష్టించి మేళ తాళాలు మంగళవాయిద్యాల మధ్య పురవీధులలో ఊరేగింపును నిర్వహించనున్నారు. మరికొన్ని మందిరాల్లో తొమ్మిది రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించి అనంతరం కళ్యాణోత్సవం ఊరేగింపు నిర్వహించనున్నారు.

## ప్రజల నుంచి వినతులు స్వీకరించిన నారా భువనమ్మ

రామకుప్పం, మార్చి 26 ప్రభాతవార్త



సిఎం చంద్రబాబునాయుడు సతీ మణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి రామకుప్పం, శాంతిపురం మండలాల్లో ప్రజలనుంచి వినతులను స్వీకరించారు. ఆయా గ్రామాల్లో ప్రజలు వివిధ రకాల సమస్యలపై వినతి పత్రాలు అందించగా నారా భువనమ్మ వాటిని స్వయంగా స్వీకరించి వాటి పరిష్కరంకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రభుత్వవిప్, కడ పిఎసి చైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, కడ పి.డి. వికాస్ మర్మత్, పికెఎం ఉడా చైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు పాల్గొన్నారు.

## కాశీ విశ్వేశ్వరాలయంలో నారా భువనమ్మ పూజలు

**రామకుప్పం, మార్చి 26 ప్రభాతవార్త** స్థానిక శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని గురువారం సిఎం చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి స్వామివారిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా అర్చకులు భువనమ్మకు సంప్రదాయ రీతిలో ఘనస్వాగతం పలికారు. అనంతరం నారా భువనమ్మ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు నారా భువనమ్మ 13 డ్వాక్రా సంఘాలకు 2.24 కోట్ల చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌చైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా చైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు, గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ మునస్వామి, స్థానిక నేతలు పట్ర నారాయణ, వెంకటరమణ, ఆనందరెడ్డి, కామరాజు నాయక్, నరసింహులు, సీతాపతి, నరసింహులు, కృష్ణనాయక్, రామూర్తి, చిన్నికృష్ణ, చలపతి, రామూర్తి, విశ్వనాథ్, రవిరెడ్డి, రఫీ, రఘు, అలివేలుమంగమ్మ, పద్మమ్మతదితరులు పాల్గొన్నారు.

## మామిడి రైతులకు కవర్లు పంపిణీ

**బంగారుపాళ్యం, మార్చి 26 ప్రభాతవార్త:** బంగారుపాళ్యం రైతు భరోసా కేంద్రం వద్ద గురువారం



మామిడి రైతులకు కవర్లను పంపిణీ చేశారు. ఉద్యానశాఖ ఆధ్వర్యంలో 50 శాతం రాయితీతో మామిడి రైతులకు మామిడి కాయల తొడుగులు(కవర్లు) అందించారు. మామిడి కాయలకు ఈ కవర్లు ఏర్పాటు చేయడం వల్ల కాయ నాణ్యత, దిగుబడి మరింతగా పెరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ మామిడి కాయలను ఇతర రాష్ట్రాలు, దేశాలకు ఎగుమతి చేయడం వల్ల అధిక లాభాలు రైతులు పొందవచ్చునని మండల టిడిపి అధ్యక్షుడు ఎన్‌పి ధరణీప్రసాద్ చెప్పారు. ఇందుకు గాను ప్రభుత్వం 50 శాతం రాయితీతో రైతులకు కవర్లను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం కార్యదర్శి జనార్ధన్‌గౌడ్, టిడిపి మాజీ ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్, జిల్లా సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు కోకా ప్రకాష్, సింగిల్‌విండో చైర్మన్ హేమచంద్ర, నాయకులు హరిప్రసాద్, కమలనాధరెడ్డి, లోకనాధనాయుడు, రాధాకృష్ణ, రవి, రమేష్, హెచ్‌ఓ సాగరిక తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీ

చిత్తూరు, మార్చి 26 ప్రభాతవార్త:

విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా చిత్తూరు జిల్లా వ్యాప్తంగా గురువారం పోలీసులు వాహనాల తనిఖీలను ముమ్మరంగా నిర్వహించారు. జిల్లాలోని పట్టణాలు, మండల కేంద్రాలు, ప్రధాన రహదారులు, అంతర్గత మార్గాల్లో పోలీసు అధికారులు, సిబ్బంది విస్తృతంగా వాహనాల తనిఖీని చేపట్టారు. ఈ తనిఖీల్లో వాహనాల పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి అంశాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. అలాగే అనుమానస్పద వ్యక్తుల వాహనాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ నేరాలకు సంబంధించి ఎలాంటి అవకాశం ఇవ్వకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. ఈ తనిఖీల్లో భాగంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 27 మోటర్ వెహికల్ కేసులు నమోదు చేసి జరిమానాలు విధించారు.

# మళ్లీ చిత్తూరులో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు

చిత్తూరు, మార్చి 26 ప్రభాతవార్త:



చిత్తూరు నగరంలో ట్రాఫిక్ నియంత్రణ అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. గత 20 సంవత్సరాలుగా చిత్తూరు ట్రాఫిక్ నియంత్రణకు చేపట్టిన ఏ ఒక్క విధానం ఫలితాలు ఇవ్వకపోవడంతో ప్రస్తుత అధికారులు చిత్తూరు నగరంలోని రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను నియంత్రించడానికి చర్యలు తీసుకోవాలని నిర్ణయించి గురువారం క్షేత్ర స్థాయి పర్యటన నిర్వహించారు. చిత్తూరు నగర ట్రాఫిక్ డిఎస్పీగా శ్రీకాంత్ విధులు నిర్వహిస్తున్న సమయంలో చిత్తూరు పొన్నియమ్మన్ గుడివీధి, చర్చివీధి, బజారు వీధుల్లో ట్రాఫిక్ నియంత్రణకు పక్కాగా చర్యలు తీసుకున్నారు. చిత్తూరు నగరం నుండి ఆయన బదిలీ అయ్యారు. ట్రాఫిక్ డిఎస్పీ పోస్టు రద్దు అయ్యింది. ఆపై చిత్తూరు నగరంలో మళ్లీ ట్రాఫిక్ సమస్య తలెత్తుతున్నది. ప్రస్తుత మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్ ప్రస్తుతం మళ్లీ చిత్తూరు నగరంలోని ప్రధాన వీధుల్లో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించి ఈ విషయంపై ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ నిత్యబాబుతో చర్చించారు. ఈ మేరకు గురువారం ఇద్దరు వారి సిబ్బందితో కలిసి చిత్తూరు నగరంలో ట్రాఫిక్ రద్దీగా వుంటే పొన్నియమ్మన్ గుడి వీధి, చర్చివీధి, బజారు వీధి తదితర ప్రాంతాల్లో పర్యటించారు. కూరగాయల మార్కెట్, చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి, వానిజ్య సముదాయాలు ఎక్కువగా చర్చివీధిలో వుండటంతో ఈ వీధిలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా వుంటుందని వీరు గుర్తించారు. చర్చివీధిలో ట్రాఫిక్‌ను నియంత్రించడానికి చేపట్టాల్సిన చర్యలపై మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్, ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ నిత్యబాబులు వారి సిబ్బంది అక్కడే చర్చించారు. చర్చివీధిలో ఫుట్‌పాత్‌పై వున్న ఆక్రమణలు తొలగించడం, ఫుట్‌పాత్‌ను విస్తరించి పార్కింగ్‌కు అనుకూలంగా మార్పు చేయడం వంటి అంశాలపై కమీషనర్, ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్లు చర్చించారు. ఈ సందర్భంగా ఫుట్‌పాత్ ఆక్రమణలను సత్వరం తొలగించడానికి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ నాగేంద్రను ఆదేశించారు. అలాగే సుందరయ్యవీధి ఎక్స్‌టెన్షన్‌తో పాటు, కస్తూరిబా పాఠశాల పరిసరాల్లో రోడ్డును ఆక్రమించి నిర్మించిన దుకాణాలను తొలగించాలని కమీషనర్ ఆదేశించారు. అలాగే ఓటికే రోడ్డులో ట్రాఫిక్‌ను నియంత్రించడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ వెంకటరామిరెడ్డి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ నాగేంద్ర, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,

## పోటీ ప్రపంచంలో పాఠ్యపుస్తక జ్ఞానంతో పాటు ప్రాక్టికల్ నాలెడ్జ్ కచ్చితం

– అపోలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్. వినోద్‌భట్

చిత్తూరు, మార్చి 26 ప్రభాతవార్త:



ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉద్యోగం సాధించాలంటే పాఠ్యపుస్తకాల జ్ఞానంతో పాటు ప్రాక్టికల్ నైపుణ్యాలు అత్యవసరమని అపోలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్ వినోద్‌భట్ పేర్కొన్నారు. విద్యార్థులు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అపోలో యూనివర్సిటీలో యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, అపోలో కేరీర్ కౌన్సెలింగ్ సెల్ సంయుక్తంగా గురువారం నుండి రెండు రోజుల పాటు 'ఇండస్ట్రీ రెడినెస్, ప్రాక్టికల్ స్కిల్స్ డెవలప్‌మెంట్ వర్క్‌షాప్' నిర్వహిస్తోంది. ఈ వర్క్‌షాప్‌ను ప్రారంభించిన వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్ వినోద్‌భట్ మాట్లాడుతూ ఇండస్ట్రీ, అకాడెమిక్ రంగాల మధ్య గ్యాప్ వుందని, ఆ లోటును పూరించడమే లక్ష్యంగా అపోలో యూనివర్సిటీ ఇలాంటి వర్క్‌షాప్‌లను నిర్వహిస్తోందన్నారు. విద్యార్థులకు కేవలం సబ్జెక్ట్ నాలెడ్జ్‌కే పరిమితం కాకుండా కమ్యూనికేషన్, టీమ్ వర్క్, లీడర్‌షిప్ వంటి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. అలాగే టెక్నాలజీ పరిజ్ఞానంతో పాటు టీమ్ బిల్డింగ్, సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్‌పై దృష్టి సారిస్తున్నామన్నారు. ఇండస్ట్రీతో సమన్వయం చేస్తూ క్యాంపస్ ఇంటర్వ్యూలు, ప్లేస్‌మెంట్లు, ఇంటర్న్‌షిప్ అవకాశాలను విస్తృతంగా కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.పోతురాజు, అదనపు రిజిస్ట్రార్ అనిల్‌కుమార్, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ ప్రొఫెసర్ డి జగదీశన్, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ డైరెక్టర్ డి.గోపి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కో-ఆర్డినేటర్లుగా డాక్టర్ జిబి హిమబిందు, డాక్టర్ సి.పక్కిరయ్య, మహ్మద్ ఇమ్రాన్‌లు వ్యవహరించారు.

## టెన్త్ మూల్యంకనం రేట్లు పెంపు

– రాష్ట్ర వైఎస్ఆర్‌టిఎ వర్కింగ్ ప్రెసిడెంట్ వి.రెడ్డిశేఖర్‌రెడ్డి డిమాండ్

చిత్తూరుహెల్త్, మార్చి 26 ప్రభాతవార్త:



టెన్త్ పబ్లిక్ పరీక్షల జవాబు పత్రాల మూల్యంకనంకు చెల్లిస్తున్న పారితోషికం రేట్లు పెంచాలని రాష్ట్ర వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వి.రెడ్డిశేఖర్‌రెడ్డి ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రస్తుతం నూతన విధానం ట్యాబుల ద్వారా మార్కుల నమోదు ప్రక్రియ కష్టతరమని, వీటికి ఎక్కువ సమయం కేటాయించాల్సి వున్నందున పారితోషికం పెంచాలని విజ్ఞప్తి చేశారు. పాత రేట్లను అమలు చేయడం దుర్మార్గమన్నారు. స్పెషల్ అసిస్టెంట్లను రోజుకు కనీసం ఐదు వందల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే మూల్యంకన సెంటర్లలో ఎండ వేడిమికి ఉపాధ్యాయులు ఇబ్బందులు పడకుండా అన్ని రూముల్లో ఫాన్లు, కూలర్లు అమర్చాలని, అలాగే చల్లటి తాగునీరు, మజ్జిగ తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే స్పాట్ వాల్యూయేషన్ ముగిసిన రోజు ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ చెల్లించాలని డిమాండ్ చేశారు.

## నిరాశ్రయుల వసతిగృహంలో అన్నదానం

చిత్తూరురూరల్, మార్చి 26 ప్రభాతవార్త:



చిత్తూరునగరం, నిరాశ్రయుల వసతి గృహంలో జనసేన రాష్ట్ర కార్యదర్శి పిఓసి ఆరణి కవిత జన్మదినోత్సవంను పురస్కరించుకొని గురువారం జనసేన నాయకులు, కార్యకర్తలు అన్నదానం చేసారు. ముందుగా కేక్ కట్ చేసి అందరికీ నూతన వస్త్రాలను పంచిపెట్టిననంతరం అన్నదానం చేసారు. ఈ కార్యక్రమంలో యుగంధర్, వీరం వినోద్, మురళి, గుణశేఖర్, రాజేష్, నరసింహ, కుమార్, నారి, ముబాకర్ పాల్గొన్నారు.

## 26 తేదిన బహిరంగ వేలం

పూతలపట్టు, మార్చి 26, ప్రభాతవార్త

మండల పరిధిలో ఉన్న పూతలపట్టు గ్రామ పంచాయతీకి సంబంధించిన వారపు సంత మరియు షాపింగ్ కాంప్లెక్స్ రూములు పంచాయతీ కార్యదర్శి వి.చంద్రమౌళి ఆధ్వర్యంలో బహిరంగ వేలం జరుగును శని వారం ఉదయం 11 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయంలో బహిరంగ వేలం ప్రజా ప్రతినిధులుతో నిర్వహించబడును వారపు సంత డిపాజిట్ రెండు లక్షలు కాంప్లెక్స్ 11 రూములు డిపాజిట్ 68 వేల రూపాయలు ముందుగానే చేయాలి వేలంలో పాల్గొన్నవారు చెల్లించవలసిన రుసుంను నగదు రూపంలోనే వేలంకు నాలుగు గంటలకు ముందుగా గ్రామ పంచాయితీ కార్యాలయంలో సమర్పించాలన్నారు.

## నేటి నుండి శ్రీకోదండరామాలయంలో శ్రీరామనవమి వేడుకలు

తవణంపల్లె, మార్చి 26 ప్రభాతవార్త:

మండలంలోని అరగొండలో వెలసిన శ్రీకోదండరామస్వామి దేవస్థానంలో శ్రీరామనవమి సందర్భంగా ఈనెల 27 నుండి ఏప్రిల్ 7 వరకు నవమి వేడుకలను నిర్వహించన్నుట్లు ఆలయ ధర్మకర్త అపోలో ఆస్పత్రుల చైర్మన్ డాక్టర్ ప్రతాప్.సి.రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఏటా ఆలయంలో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తుంటారు. ఈమేరకు ఆలయంలో ఈనెల 27 నుండి తొమ్మిది రోజుల పాటు ఈ ఉత్సవాలను నిర్వహించన్నుట్లు తెలిపారు. ఈమేరకు ప్రతి రోజూ ఆలయంలో ఉదయం స్వామి, అమ్మ వార్లకు ప్రత్యేక అభిషేకం, తిరుమంజనసేవ, రాత్రి అరగొండ పరిసర గ్రామాలకు చెందిన ఉభయదారులచే ఒక్కో వాహనసేవలతో గ్రామోత్సవంను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇదిలా వుండగా శ్రీరామ నవమి సందర్భంగా శుక్రవారం ఆలయంలో ఉదయం 6 నుండి 7.30 గంటల వరకు హనుమాన్ చాలీసీ పఠనం వుంటుందని తెలిపారు. ఈఉత్సవాల్లో భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. ఇదిలావుండగా ఉత్సవాల నిర్వహణలో భాగంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు.

## ఆత్మరక్షణకు కరాటి సాధన అవసరం

పాలసముద్రం మార్చి 26 ప్రభాతవార్త

మండల స్థాయిలో కరాటి విద్యార్థులకు పోటీలు నిర్వహించి ప్రతిభ చూపిన విద్యార్థులకు బెల్టు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఆత్మరక్షణకు కరాటే శిక్షణ తోడుపడుతుందని కరాటే మాస్టర్ గుణ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. గురువారం మండలంలోని అరుణోదయ పాఠశాల ఆవరణంలో మండల స్థాయి, సరిహద్దు ప్రాంతంలోని కరాటే విద్యార్థులతో జపాన్ హిటోర్రై కరాటే స్కూల్ ఆధ్వర్యంలో కరాటే పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులు చిన్న వయసులోనే మార్షల్ ఆర్ట్స్, కరాటే మెంటల్ స్టామినా కూడా పెరుగుతుందని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆత్మ రక్షణ కోసం కరాటే నేర్చుకోవడం ప్రతి ఒక్కరికి, ముఖ్యంగా మహిళలకు చిన్నారులకు ఎంతో అవసరం. కరాటే కేవలం శారీరక కాకుండా ఆత్మవిశ్వాసాన్ని, క్రమశిక్షణను, క్లిష్ట పరిస్థితుల్లో శత్రువును ఎదుర్కొనే ధైర్యాన్ని పెంచుతుందన్నారు. కరాటే ఈ ప్రత్యర్థుల బారి నుంచి నుంచి సురక్షితంగా తప్పించుకోవడానికి అవసరమైన నైపుణ్య కళ అని అన్నారు. అనంతరం పోటీలకు వచ్చిన విద్యార్థులకు కరాటే పోటీ నిర్వహించారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పలువురు విద్యార్థులకు రకరకాల బెల్టులు, సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో జపాన్ హిటోర్రై కరాటే స్కూల్ మాస్టర్ గుణ, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు శ్రీరామ శోభా యాత్ర బైక్ ర్యాలీ

చిత్తూరురూరల్, మార్చి 26 ప్రభాతవార్త:




చిత్తూరు పట్టణంలో శ్రీ।రామనవతి సందర్భంగా శుక్రవారం శ్రీరామ శోభా యాత్ర బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు శ్రీరామ ఉత్సవ సమితి అధ్యక్షుడు రామమూర్తి తెలిపారు. గురువారం ఆయన ప్రెస్‌క్లబ్‌నందు విలేకరులతో మాట్లాడుతూ హిందువుల ఐక్యతను చాటుతూ భారతీయ సంప్రదాయంను భావితరాలకు తెలియజేసేలా చేయడమే ఈ యాత్ర ఉద్దేశమని, సాయంత్రం 4.30 గంటలకు కొంగారెడ్డిపల్లెలోని శ్రీఆంజనేయస్వామి ఆలయం నుంచి బైక్ ర్యాలీ ప్రారంభమై గాంధీ సర్కిల్, ఎంఎస్ఆర్ సర్కిల్, గిరింపేట సర్కిల్, అంబేద్కర్ సర్కిల్, గంగనపల్లె, ప్రభుత్వఆసుపత్రి, పిసిఆర్ సర్కిల్ మీదుగా స్వామి వివేకానంద విగ్రహం వద్ద ముగుస్తుందన్నారు. ముఖ్యంగా ఈ ర్యాలీలో మహిళలు ముందు వరుసలో పాల్గొంటారని, హిందువులు ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ శోభాయాత్ర కరపత్రాలను విడుదల చేసారు. ఈ సమావేశంలో వెంకటేష్, లీలావతి, సిద్ద, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు సురుటుపల్లి వారపు సంత వేలం పాట

**నాగలాపురం, మార్చి 26 ప్రభాతవార్త:** నాగలాపురం మండలంలోని సురుటుపల్లి గ్రామ పంచాయతీకి సంబంధించి ప్రతి శుక్రవారం నిర్వహించే వారపు సంత మార్చి 28వ తేదీ శనివారం వేలం పాట నిర్వహించనున్నట్లు ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి లోకేష్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శనివారం మధ్యాహ్నం 2 గంటలకు సురుటుపల్లిలో 2026-27వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 2026 ఏప్రిల్ 1 నుంచి 2027 మార్చి 31 వరకు వారపు సంత నిర్వహించేందుకు వేలం పాట నిర్వహిస్తున్నామన్నారు. ఈ వేలం పాటలో పాల్గొనదలచిన పాట దారులు ముందుగానే రూ.50 వేలు డీడీలను తీసుకు రావాలని తెలిపారు.

## ప్రజా ప్రగతి ట్రస్టు వారిచే ఆర్‌బీఐ లావాదేవీల అవగాహన సదస్సు

**కేవీబీ పురం, మార్చి 26 ప్రభాతవార్త:**

మండలంలో కొత్తూరు గ్రామంలో ప్రజా ప్రగతి ట్రస్టు ఆధ్వర్యంలో రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు లావాదేవీలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాజులు కండ్రిగ ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్ చిరంజీవులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకు యొక్క ప్రాముఖ్యతలు, వాటి యొక్క ప్రయోజనాలను గ్రామ ప్రజలకు వివరించారు. ప్రభుత్వ సెక్టార్‌కు సంబంధించి వంటి బ్యాంకుల్లో ఇలాంటి ఇబ్బందులు ఉండవని, అలాగే ఇచ్చిన భరోసాలు, హామీలు నిలకడగా ఉంటాయని చెప్పారు. అనంతరం పాల్గొన్న ప్రతి ఒక్కరికి బ్యాంకు యొక్క ఎలా ఉపయోగించాలి అనేది చెప్పారు. సమావేశంలో గ్రామ సర్పంచ్ దేగ సుబ్రహ్మణ్యం, సంఘమిత్ర, ఉపాధిహామీ సిబ్బంది, పీపీటీ ఇన్‌చార్జి దేవేంద్ర కుమార్, కో-ఆర్డినేటర్ సెన్సు రామిరెడ్డి, వేణుగోపాల్, ఈశ్వరయ్య, గ్రామ ప్రజలు, మహిళలు, కళాబృందం పాల్గొన్నారు.

## వేసవి క్రీడా శిక్షణ శిబిరాల నిర్వాహణకు దరఖాస్తులు ఆహ్వానం

**తిరుపతి క్రీడ, మార్చి 26, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ, విజయవాడ వారి ఆదేశాల మేరకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, తిరుపతి ఆధ్వర్యంలో జిల్లాలో మే1 నుండి 31వ తేదీ వరకు వివిధ క్రీడాంశాలలో వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహించ నున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి యన్. శశిధర్ తెలిపారు. ఈ శిబిరాల నిర్వహణకు ఆసక్తి గల క్రీడా శిక్షకులు, పీడీలు, పిఈటిలు, క్రీడా సంఘాలు, సీనియర్ క్రీడాకారుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తులను ఈ నెల మార్చి 30వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ తిరుపతి కార్యాలయంలో సమర్పించాల్సిందిగా సూచించారు. మరిన్ని వివరాలకు డిఎస్‌డిఓ యన్. శశిధర్ 9948444759ని సంప్రదించవచ్చని తెలిపారు.

## నేటి నుంచి శ్రీ కోదండరామస్వామి ఆలయంలో శ్రీరామనవమి ఉత్సవాలు

**పుత్తూరు రూరల్, మార్చి 26 ప్రభాతవార్త:**

పుత్తూరు పట్టణంలోని కాపువీధిలో వెలసిన శ్రీ కోదండరామస్వామి ఆలయం(నోముల గుడి)లో శుక్రవారం నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకఉ శ్రీరామనవమి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ, కార్యవర్గ సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. శుక్రవారం నుంచి ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ఆలయంలో స్వామి, అమ్మవార్లకు అభిషేకాలు, అలంకరణలు ఉంటాయని, అలాగే 31 తేదీ మంగళవారం ఉదయం అభిషేకం, అలంకరణలు, సాయంత్రం కల్యాణోత్సవం కార్యక్రమాలు,4వ తేదీ శనివారం ఉదయం అభిషేకం, అలంకరణలు, రాత్రి స్వామి, అమ్మవార్ల ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలంకరణ మామిడాకు తోరణాలతో సుందరంగా అలంకరించారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లోని రామాలయాలుకూడాశ్రీరామనవమిఉత్సవాలకు ముస్తాబు చేస్తున్నారు.ప్రతిరోజుఉదయం,సాయంత్రం అభిషేకాలు, అలంకరణలు నిర్వహించనున్నట్లు వివరించారు.

## పద్మానగర్‌లో 24 గంటలు త్రీఫేస్ విద్యుత్తు

**రేణిగుంట, మార్చి 26 ప్రభాతవార్త**



రేణిగుంట మండలం జిపాలెం పంచాయితీ పద్మా నగర్ లో గురువారం నుండి 24 గంటలు త్రీఫేస్ విద్యు త్ సరఫరా అవుతుందని రూరల్ ఏఈ మల్లికార్జున తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి గ్రామానికి 24 గంటల మూడు ఫేసుల విద్యుత్తు ఎలాంటి అంతరాయం లేకుండా అందించాలన్న ప్రణాళికలో భాగంగా ఏపీ ఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్ లోతేటి ఆదేశాల మేరకు రేణిగుంట సబ్ డివిజనల్ ఏపీఎస్పీడీసీఎల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్ బాబు పర్యవేక్షణలో రూరల్ ఏఈ మల్లికార్జున నేతృత్వానా విద్యుత్ సిబ్బంది రేణిగుంట మండలం జి పాలెం పంచాయితీ పద్మా నగర్ నందు సాధారణ సింగల్ ఫేస్ విద్యుత్ లైన్ లను తొలగించి త్రీఫేస్ విద్యుత్ లైన్లను ఏర్పాటు చేసి అవసరమైన చోట్ల నూతన ట్రాన్స్ఫార్మర్లను బిగించారు. ఇకపై పద్మనగర్లో నిరంతరాయంగా 24 గంటల త్రీఫేస్ కరెంటు సరఫరా అయ్యేందుకు మార్గం సుగమనం అయింది. మంచినీటి సరఫరాకు నేటి నుండి ఎలాంటి ఆటంకాలు ఏర్పడే అవకాశాలు లేకుండా ఫుల్ స్టాప్ పడింది. ట్రాన్స్ఫార్మర్లు విద్యుత్ లైన్లు మార్పు చేసే ప్రక్రియలో రూరల్ ఏఈ మల్లికార్జున, మండల టిడిపి అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, జి పాలెం టిడిపి ఇన్చార్జి రాజశేఖర్ రెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్ మురళి, లైన్మెన్లు శివశంకర్, సుబ్రహ్మణ్యం, జూనియర్ లైన్మెన్లు రాజేష్, బాలముని, పద్మా నగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఎంటర్‌ప్రెన్యూర్షిప్ నైపుణ్యాలకు ప్రాధాన్యం

### ఎస్వీయూలో శిక్షణ కార్యక్రమం

**తిరుపతి విద్య, మార్చి 26 ప్రభాతవార్త** విద్యార్థుల్లో పారిశ్రామిక దృక్పథాన్ని పెంపొందించేందుకు



శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం (ఎస్వీయూ) హోమ్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో మూడు రోజుల ఎంటర్‌ప్రెన్యూర్షిప్ స్కిల్స్ శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. రూసా 2.0 సహకారంతో నిర్వహిస్తున్న ఈ శిక్షణలో "ఫైర్ స్టార్టర్" అంశంపై ఫుడ్ టెక్నాలజీ, హోమ్ సైన్స్ విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు.గురువారం వర్సిటీలో జరిగిన ప్రారంభ కార్యక్రమానికి వీసీ ప్రొఫెసర్ టాటా నర్సింగరావు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు భవిష్యత్తులో పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలంటే ఇలాంటి నైపుణ్య శిక్షణలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. వర్సిటీ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అన్ని విధాలుగా ప్రోత్సహిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈఓ విజయ్ మాథూర్, రూసా సీఈఓ వంశీ, కన్వీనర్ ప్రొఫెసర్ సుచరిత, అధ్యాపకులు ఆర్కే అనురాధ, బి స్వరూపారాణి, కే అనురాధతో పాటు ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్షత్రియ మహాసభ ఆధ్వర్యంలో చలివేంద్రం

**పుత్తూరు, మార్చి 26 ప్రభాతవార్త :**



అఖిల భారత క్షత్రియ మహాసభ -1897 ఆధ్వర్యంలో గురువారం స్థానిక శ్రీనివాస థియేటర్ వద్ద చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా మహాసభ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్‌రాజు, కోనేటి రవిరాజు మాట్లాడుతూ వేసవికాలంలో మాంసాహారం కంటే శాఖాహారం ఆరోగ్యానికి మంచిదని తెలిపారు. ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందేందుకు తరచూ మంచినీరు, మజ్జిగ లాంటి చల్లటి పదార్థాలు తీసుకోవాలని సూచించారు. చలివేంద్రం ప్రారంభించిన వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ రవిరాజు మాట్లాడుతూ వడ దెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం క్షత్రియ సభ చెన్నై రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు చమర్తి శోభారాజు మనుమరాలు స్వాతిరాజు జన్మదినం సందర్భంగా చలివేంద్రం వద్ద ఐస్‌క్రీమ్, మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో గుండ్రాజు సుకుమార్‌రాజు, ప్రసాద్‌రాజు, రామ్మోహన్‌వర్మ, కృష్ణంరాజు, హేమచంద్రవర్మ తదితరులు పాల్గొన్నారు.

## బినామీ మాస్టర్లు అధికారుల ఆగ్రహం

### – ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెన్షన్



**సత్యవేడు, మార్చి 26 ప్రభాతవార్త:** మండల పరిధిలో ఉపాధిహామీ పనులను దిగుమతి సిబ్బంది ప్రత్యేక తనిఖీలు చేపట్టింది. మండల పరిధిలోని 28 గ్రామ పంచాయతీల్లో జరిగిన 672 పనులను సామాజిక తనిఖీ సిబ్బంది పరిశీలించారు. ఇందుకు సంబంధించి గురువారం సత్యవేడు ఎంపీడీవో కార్యాలయం వద్ద సామాజిక బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ పథకం పీడీ శ్రీనివాసప్రసాద్ పర్యవేక్షణలో కొనసాగింది. కొన్ని చోట్ల జరిగిన పనుల్లో కొలతల్లో తేడాలు, బినామీ మస్టర్లు, సరిగా కూలీ చెల్లింపు జరగని పనులు వివరాలు బహిర్గతమైంది. ముఖ్యంగా అంబాకం ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీదేవి పక్షవాతంతో బాధపడుతున్న వారికి, ప్రత్యేక ప్రతిభావంతులకు, ప్రైవేటు పరిశ్రమలోపని చేస్తున్న వారికి మస్టర్లు వేసి కూలీ నగదు దిగమింగారని స్పష్టమైంది. దాంతో పాటు ఆమె నుంచి 44 వేలు రికవరీకి ఆదేశాలు ఇచ్చారు. అనేక అవకతవకలకు పాల్పడ్డ శ్రీదేవిని సామాజిక బహిరంగ సభ సాక్షిగా పీడీ సస్పెండ్ చేస్తూ ఆదేశాలు ఇచ్చారు. ఈ 18వ విడతసామాజిక తనిఖీలు దాదాపు 1,40 లక్షల వరకు రికవరీకి ఆదేశాలు ఇచ్చారు. మండల పరిధిలోని 28 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఇందులో అంబాకం పంచాయతీలో పెద్ద స్థాయిలో అక్రమాలు వెలుగు చూడడం చర్చనీయాంశంగా మారింది. కార్యక్రమంలో ఎంపీడీవో త్రివిక్రమరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఒక భారత్ గ్యాస్ 'కి' కోటి కష్టాలు...



బుకింగ్ కి..నై...నై బ్లాక్‌లో....రై....రై

**సత్యవేడు, మార్చి 26 ప్రభాతవార్త:** సత్యవేడు మండలం భారత్ గ్యాస్‌కి తీరని కష్టాలు లబోదిబోమంటున్నారు. ఉదయం నుంచి భారత గ్యాస్ గోడౌన్ కార్యాలయంలో మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో వారు ఒక్క గ్యాస్ కొరకు గంటల తరబడి వేచి ఉన్నా బుకింగ్ ఈ రోజు లేదు రేపు అంటూ మొహం చాటేస్తున్నారు. బ్లాక్‌లో భారత్ గ్యాస్ విచ్చలవిడిగా చలామణి అవుతుండడంతో లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ప్రభుత్వం రేటు ప్రకారం బుకింగ్‌లకు రూ.947లుగా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో వారికి గ్యాస్ లేదని చెప్పేయడంతో చేసేదేమీ లేక ఇంటి ముఖం పడుతున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే భారత్ గ్యాస్ బ్లాక్‌లో 1200 రూపాయలు నుంచి ఒక్కొక్కరికి వారి డిమాండ్ బట్టి 1500 రూపాయలు వరకు బిల్లు చేరుతున్నట్లు బహిరంగ పేర్కొంటున్నారు. ఏకంగా సత్యవేడు పట్టణంలోఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, హోటల్లో, టీ దుకాణాల వారికి అయితే 1800 రూపాయలు చొప్పున భారీగా నగదు దోపిడీ చేస్తూ ఉండడం గమనార్హం. భారత్ గ్యాస్ గోడౌన్, కార్యాలయం వద్ద ప్రశ్నించిన వారికి మొన్న విజిలెన్స్ వారు వచ్చారు లక్షల రూపాయలు జరిమానా వేశారు. మేము ఎవరికి చెప్పుకోవాలి అంటూ కార్యాలయంలోని కొందరు బహిర్బాటంగానే లబ్ధిదారుల వద్ద పేర్కొంటున్నారు. దీన్ని బట్టి చూస్తే భారత్ గ్యాస్ బ్లాక్‌లో అయితే విచ్చలవిడిగా దొరుకుతుందని అందరూ ఆవేదనతో గగ్గోలు పెడుతున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు దీనిపై దృష్టి సారించి గ్రామీణ ప్రాంత లబ్ధిదారులకు గ్యాస్ కష్టాన్ని తీర్చాల్సిందిగా పలువురు ప్రాధేయపడుతున్నారు.

## బీఎన్ కండ్రిగ-సూళ్లూరుపేట రహదారి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**బుచ్చినాయుడు కండ్రిగ, మార్చి 26 ప్రభాతవార్త:** బీఎన్ కండ్రిగ-సూళ్లూరుపేట రహదారి మార్గం పనులను గురువారం స్థానిక ఎమ్మెల్యే ఆదిమూలం పనుల నాణ్యతను పరిశీలించడం జరిగింది. బీఎన్ కండ్రిగ-సూళ్లూరుపేట ఇరువైపులా గుంతలు ఏర్పడి ప్రయాణించడానికి ప్రమాదానికి నిలయంగా మారడంతో ఎమ్మెల్యే స్పందించి 75 లక్షల నిధులను సంబంధిత శాఖ ద్వారా మంజూరుచేసి అభివృద్ధి పనులను చేపట్టడం జరిగింది. పనుల్లో నాణ్యత పరిశీలించడానికి రోడ్డుకు ఇరువైపులా గుంతల పూడ్చి చదును చేయడం గ్రావెల్ పనులను పరిశీలించారు. 750 కి.మీ మేర దెబ్బతిన్న రోడ్లను అభివృద్ధి పనుల్లో నాణ్యత తగ్గకుండాచేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ రోడ్డు మార్గంలో ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన శ్రీహరికోట రాకెట్‌కేంద్రం, పరిశ్రమలు నెలకొని ఉద్యోగస్తులు, కార్మికులు కూలీలు జీవనోపాధి పొందుతున్నారని ఇటువంటి రోడ్డు మార్గం ప్రయాణానికి సౌకర్యంగా ఉండాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఆర్అండ్‌బీ డీఈ రాంబాబు, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## విద్యార్థులు మానసిక వత్తిడిని అధిగమించాలి

**పుత్తూరు, మార్చి 26 ప్రభాతవార్త :**




వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు మానసిక వత్తిడిని అధిగమించాలని బెంగళూరుకు చెందిన క్యూపిఆర్ఐ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి నెల్సన్ మోసెస్ తెలిపారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ, బెంగళూరుకు చెందిన సంస్థ ఆధ్వర్యంలో గురువారం అన్నా గౌరి మెడికల్ కాలేజీలో మొదటి సంవత్సరం ఎంబిబిఎస్ చదువుతున్న విద్యార్థులకు మానసిక ఆరోగ్యం, ఆత్మహత్యల నివారణ వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ మానసిక వత్తిడిని అధిగమించాలంటే ముందు దానిని గుర్తించాలో వివరించారు. కార్యక్రమంలో కమ్యూనిటీ మెడిసన్ విభాగాధిపతి డాక్టర్ మిథున్‌కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ స్వర్ణ విజయగౌరి, డాక్టర్ సాయిపవన్‌కుమార్, సీనియర్ రెసిడెంట్ డాక్టర్ మహేష్‌కుమార్, క్లినికల్ సైకాలజిస్ట్ కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


కెనరా బ్యాంక్ केनरा बैंक Canara Bank — Together we can

తిరుచానూరు శాఖ, తిరుపతి

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002లోని రూల్3 తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించు కుంటూ **కెనరా బ్యాంకు, తిరుచానూరు శాఖ, తిరుపతి** వారి యొక్క అధీకృత అధికారిగా ఉన్న దిగువ సంతకందారు నోటీసులో తెలిపిన మొత్తం **రూ.17,81,166.55/- (పదిహేడు లక్షల ఎనభై ఒక్క వేల ఒక వంద అరవై ఆరు రూపాయల యాభై ఐదు పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులను** సదరు నోటీసు అందుకున్న తేది నుంచి 60 రోజుల్లో తిరిగి చెల్లించవలసినదిగా రుణగ్రహీత **ఆర్.కార్తీక్, సహ దరఖాస్తుదారు ఆర్.కవియరసు మరియు గ్యారంటారు ఎస్.లోకనాథరెడ్డి నెన్నూరు,** గారిని కోరుతూ **06.01.2026** వ తేదీ గల డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారు సదరు చట్టంలోని నిబంధన 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ తెలిపిన ఆస్తిని **23.03.2026 వ తేదీన** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు, హామీదారులకు, సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తితో ఏ వ్యవహారం జరుపరాదని, ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలముగా హెచ్చరించడమైనది మరియు సదరు ఆస్తితో ఏవేని వ్యవహారాలు జరుపదలిస్తే **కెనరా బ్యాంకు వారికి రూ.17,81,166.55/- (పదిహేడు లక్షల ఎనభై ఒక్క వేల ఒక వంద అరవై ఆరు రూపాయల యాభై ఐదు పైసలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొదలైనవి చెల్లించుటకు లోబడి ఆ విధంగా చేయవచ్చును.

సెక్షన్ 13(8) క్రింద సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందేందుకు సమయం ఇవ్వడమైనదని రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

**స్థిరాస్తి వివరణ**

**దిగువ తెలిపిన భూమి మరియు భవనాలు అన్ని ఈజ్‌మెంటరీ హక్కులు మరియు అనుబంధాలతో శ్రీ ఆర్.కార్తీక్ & శ్రీ ఆర్.కవియరసు పేరున వున్నది.**

**షెడ్యూలు:-** చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజి రిజిస్ట్రేషన్ జిల్లా, తిరుపతి, రేణిగుంట సబ్ జిల్లా, తిరుపతి రూరల్ మండలం, నెం.11, తిరుచానూరు గ్రూపు- తిరుచానూరు గ్రామ పంచాయతీ వార్డునెం.11 యోగిమల్లవరం రెసిడెన్షియల్ ఏరియా, యోగిమల్లవరం గ్రామ లెక్కదాఖలా సర్వే నెం.8/1 లోని తుడా డి.డిస్. ఎల్.ఆర్.ఎస్.నెం.4149/2010, తేది: 11.03.2011గా అప్రూవల్ పొందిన ప్లాటు నెం.10 పార్ట్ స్థలంలోని ఆర్‌సిసి డూప్లెక్స్ ఇల్లు, తిరుచానూరు గ్రామ పంచాయతీ వారిచే బి.ఎ.నెం.11/2011-2012, తేది: 29.04.2011 గా రెగ్యులరైజ్ అయిన స్థలంలోని డి.నెం.11-1/5-8 ఆర్‌సిసి ఇల్లు. హద్దులు: తూర్పు: 9అ. వెడల్పు జాయింట్‌రోడ్డు, పడమరం ప్లాటు నెం.11,12 & 13 ఉత్తరం: 33అ. వెడల్పు గల రోడ్డు, దక్షిణం: ప్లాటు నెం.10 గల ఇల్లు, ఈ హద్దుల మధ్య తూర్పునుండి పడమర: 37అ. లేదా 11.285 మీ. ఉత్తరం నుండి దక్షిణం: 35అ. లేదా 10.675 మీ. వెరశి 1295అ. లేదా 143.88 చ.గ. భూమి మరియు 2350 చ.అ. ఆర్.సి.సి. డూప్లెక్స్ ఇంటి నిర్మాణం

స్థలం : తిరుపతి — సం॥ అధీకృత అధికారి,
తేది : 23.03.2026 — కెనరా బ్యాంక్



కెనరా బ్యాంక్ केनरा बैंक Canara Bank — Together we can — సూళ్ళూరుపేట -2 శాఖ, సూళ్ళూరుపేట

**రుణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు**

టు — తేది: 23.03.2026

1) **రుణగ్రహీత:** మెస్సర్స్ ఆంధ్రా స్టీల్స్ & హార్డ్‌వేర్స్, హెచ్‌ఎన్‌సి నెం.3524, జీఎన్‌టీ రోడ్డు, బ్రహ్మగిరి మఠం దగ్గర, సూళ్ళూరుపేట

**అనీస్ రాజా కేరాఫ్ యాస్మిన్ రిజ్వానా,** 5-164-18/16, గాండ్ల వీధి, సూళ్ళూరుపేట

**గ్యారంటారు: 1) యాస్మిన్ రిజ్వానా** 2, నక్కీరన్ వీధి, ముత్తమిళ్ నగర్, పమ్మల్, అలందూరు, తమిళనాడు - 600075

అయ్యా/ అమ్మా !

**విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం,2002 సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు**

మా కెనరాబ్యాంక్, సూళ్ళూరుపేట-2 శాఖ నుండి మీరు మెస్సర్స్ ఆంధ్రా స్టీల్స్ & హార్డ్‌వేర్స్ వారు కాలాను గుణంగా పొందిన లోన్స్/ రుణసౌకర్యాల వివరములు

| రుణ స్వభావం | మంజూరు చేసిన రుణం మొత్తం | ఖాతా నెంబరు | 22.03.2026 తేది నాటికి బకాయి మొత్తం | వడ్డీ రేటు(2% పీనల్ వడ్డీతో సహా. |
|---|---|---|---|---|
| OD/OCC Loan Current A/c | Rs.1,50,00,000 | 125004947551<br>120025921863 | 153,86,356.22<br>5746.98 | 12.65<br>-- |

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసు షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు/ ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో విఫలమైనందున బ్యాంకు సదరు ఋణాన్ని **తేది:21.03.2026** నిరర్థక ఆస్తిగా (ఎన్‌పిఏగా) వర్గీకరించినది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా **రూ.1,51,93,657.69పై (ఒక కోటి యాభై ఒక్క లక్షల తొంభై మూడు వేల ఆరు వందల యాభై ఏడు రూపాయల అరవై తొమ్మిది పైసలు మాత్రమే)లను** + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసినదిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఈ నోటీసును జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కులను మేము వినియోగించుకుంటాము. అంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించ కుండా మీరు నిరోధింప బడుచున్నారు. సదరు చట్టం మరియు / లేదా అమలులో వున్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కులకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడినది.

సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించు కోవడానికి ఉన్న కాల వ్యవధిని వినియోగించు కోగలరని సూచించడమైనది. మా శాఖ రికార్డులలో అందుబాటులో వున్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగినది.

**షెడ్యూలు: తనఖాలో వున్న ఆస్తి యొక్క వివరములు దిగువ తెలుపడమైనది. 1)** తిరుపతి జిల్లా తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా, సూళ్ళూరుపేట సబ్ రిజిస్ట్రేషన్,సూళ్ళూరుపేట మండలం, సూళ్ళూరుపేట మున్సిపాలిటీ, యర్రబలెం అనే కొల్లమిట్ట నేషనల్‌హైవే-5కు పడమరవైపు మరియు పట్టానెం.5 లోని డి.నెం4-22కు దక్షిణం వైపు, సర్వేనెం.3-5లోని స్థలం విస్తీర్ణం ఎ.0.10 సెంట్లు మరియు పట్టా నెం.119, సర్వేనెం.3-6 లోని స్థలం విస్తీర్ణం ఎ.0.16 సెంట్లు వెరశి ఎ.0.21 సెంట్లు లేదా 876 చ.అ. లేదా 97.33 చ.గ. **హద్దులు:- ఐటంనెం.1కు హద్దులు:** తూర్పు: ఐటంనెం.2 లోని ఖాళీ స్థలం, దక్షిణం శ్రీహరికోట ప్రాజెక్ట్ పైపులైన్ ఖాళీస్థలం, పడమర:కాళంగి రివర్ బెడ్, ఉత్తరం: అనీస్ రాజా, యాస్మిన్ రిజ్వానా బేగం మరియు పి.ముహమ్మద్ షరీఫ్ జాయింట్ ప్రహారీ గోడ.

ఐటంనెం.1కు కొలతలు: ఉత్తరం నుండి దక్షిణం:తూర్పు వైపు: 26అ. లేదా 7.93మీ. పడమర వైపు: 28 3/4అ. లేదా 8.76మీ. తూర్పు నుండి పడమర: దక్షిణం వైపు: 32అ.లేదా 9.76మీ. ఉత్తరం వైపు: 32అ. లేదా 9.76 మీ. వెరశి 876 చ.అ. లేదా 97.33 చ.గ. లేదా 81.37 మీ. లేదా 12 అంకణములు 12 చ.అ. ఖాళీ స్థలం

**ఐటం నెం.2:-** తిరుపతి జిల్లా తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా, సూళ్ళూరుపేట సబ్ రిజిస్ట్రేషన్, సూళ్ళూరుపేట మండలం, సూళ్ళూరుపేట మున్సిపాలిటీ, యర్రబలెం అనే కొల్లమిట్ట నేషనల్ హైవే-5కు పడమరవైపు మరియు పట్టానెం.5 లోని డి.నెం4-22కు దక్షిణం వైపు, సర్వేనెం.3-5లోని స్థలం విస్తీర్ణం ఎ.0.10 సెంట్లలో 1807.50 చ.అ. లేదా 200.83 చ.గలకు హద్దులు కొలతలు:

**ఐటంనెం.2కు హద్దులు:** తూర్పు: నేషనల్‌హైవే-5 రోడ్డు, దక్షిణం: శ్రీహరికోట ప్రాజెక్ట్ పైపులైన్ ఖాళీస్థలం, పడమర:ఐటంనెం.1లోని ఖాళీ స్థలం, ఉత్తరం: అనీస్ రాజా, యాస్మిన్ రిజ్వానా బేగం మరియు పి.ముహమ్మద్ షరీఫ్ జాయింట్ ప్రహారీ గోడ. మరియు షాపు గోడ

**ఐటంనెం.2కు కొలతలు:** ఉత్తరం నుండి దక్షిణం:తూర్పు వైపు: 34అ. లేదా 10.363మీ. పడమర వైపు: 26అ., లేదా 7.924మీ. తూర్పు నుండి పడమర: దక్షిణం వైపు: 61అ.లేదా 18.592మీ. ఉత్తరం వైపు: 59 1/2అ. లేదా 18.135 మీ. వెరశి 1807.50 చ.అ. లేదా 200.83చ.గ. లేదా 167.896 చ.మీ. లేదా 25 అంకణములు 7.50 చ.అ. ఖాళీ స్థలం.

పై రెండు అయిటంల యొక్క పూర్తి విస్తీర్ణం 2683.50చ.అ. లేదా 298.16 చ.గ. లేదా 249.267 చ.మీ. లేదా 37 అంకణములు 19.50 చ.అ. ఖాళీ స్థలం

**టైటిల్‌హోల్డరు పేరు: శ్రీ అనీస్ రాజా**

స్థలం : సూళ్ళూరుపేట — సం॥ అధీకృత అధికారి,
తేది: : 23.03.2026 — కెనరా బ్యాంక్



కెనరా బ్యాంక్ केनरा बैंक Canara Bank — Together we can

తిరుపతి ప్రధాన శాఖ, తిరుపతి

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002లోని రూల్3 తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించు కుంటూ **కెనరా బ్యాంకు, తిరుపతి ప్రధాన శాఖ** వారి యొక్క అధీకృత అధికారిగా ఉన్న దిగువ సంతకందారు నోటీసులో తెలిపిన మొత్తం **రూ.15,75,996.51/- (పదహైదు లక్షల డెబ్బై ఐదు వేల తొమ్మిది వందల తొంభై ఆరు రూపాయల యాభై ఒక్క పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులను** సదరు నోటీసు అందుకున్న తేది నుంచి 60 రోజుల్లో తిరిగి చెల్లించవలసినదిగా రుణగ్రహీత **నాయుని లక్ష్మయ్య మరియు నాయుని విజయలక్ష్మి** గారిని కోరుతూ **09.01.2026**వ తేదీ గల డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారు సదరు చట్టంలోని నిబంధన 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ తెలిపిన ఆస్తిని **23.03.2026వ తేదీన** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు, హామీదారులకు, సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తితో ఏ వ్యవహారం జరుపరాదని, ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలముగా హెచ్చరించడమైనది మరియు సదరు ఆస్తితో ఏవేని వ్యవహారాలు జరుపదలిస్తే **కెనరా బ్యాంకు వారికి రూ.15,75,996.51/- (పదహైదు లక్షల డెబ్బై ఐదు వేల తొమ్మిది వందల తొంభై ఆరు రూపాయల యాభై ఒక్క పైసలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొదలైనవి చెల్లించుటకు లోబడి ఆ విధంగా చేయవచ్చును.

సెక్షన్ 13(8) క్రింద సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందేందుకు సమయం ఇవ్వడమైనదని రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

**స్థిరాస్తి వివరణ**

**దిగువ తెలిపిన భూమి మరియు భవనాలు అన్ని ఈజ్‌మెంటరీ హక్కులు మరియు అనుబంధాలతో నాయుని లక్ష్మయ్య మరియు నాయుని విజయలక్ష్మి పేరున వున్నది.**

**షెడ్యూలు:-** తిరుపతి జిల్లా, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్, నెం.29 తిరుపతి గ్రామలెక్క దాఖలా సర్వేనెం.696/1 సబ్ డివిజన్ అనంతరం సర్వేనెంబర్లు 696/1బి/2, 696/2, 697/1, 20వ వార్డు, శివజ్యోతి నగర్ రెసిడెన్షియల్ ఏరియా, లోని ప్రకృతి హరిహర హైట్స్ అపార్ట్‌మెంట్స్, ఎ-బ్లాక్, 2వ అంతస్తు, డి.నెం.20-3-2/సి/202, అసెస్‌మెంట్ నెం.1012071635 గల అపార్ట్‌మెంట్ ప్లాట్ నెం.202 యొక్క విస్తీర్ణం 1595 చ.అ. (అవిభాజ్య వాటా విస్తీర్ణం 3498.29 చ.గ.లలో 71.36 చ.గలు) హద్దులు: తూర్పు: కామన్ కారిడార్ & ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై & ప్లాట్‌నెం.203

స్థలం : తిరుపతి — సం॥ అధీకృత అధికారి,
తేది : 23.03.2026 — కెనరా బ్యాంక్


## స్పష్టమైన లక్ష్యంతో నిరంతర సాధన అవసరం



**తిరుపతి విద్య, మార్చి 26 ప్రభాతవార్త**

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం (ఎస్వీయూ) ఫిజిక్స్ విభాగంలో ఏపీ స్కిల్ డెవలప్మెంట్ సంస్థ సహకారంతో విద్యార్థులకు నిర్వహిస్తున్న వారం రోజుల ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాన్ని వీసీ ప్రొఫెసర్ టాటా నర్సింగరావు గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో స్పష్టమైన లక్ష్యాన్ని ఎంచుకుని, దానిని సాధించేందుకు నిరంతర సాధన చేయాలని పిలుపునిచ్చారు. క్రమశిక్షణతో చదువును అభ్యసిస్తూ, భాషా నైపుణ్యాలు, వ్యక్తీకరణ సామర్థ్యం, సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.ఈ నైపుణ్యాలు ఉన్నప్పుడే ఉన్నత ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు.విద్యార్థులకు అవసరమైన శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఫిజిక్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ దేవ ప్రసాదరాజును ఆయన అభినందించారు.అనంతరం కౌటిల్య సంస్థ డైరెక్టర్లు శామ్యూల్ రెడ్డి, శ్రీధర్ మాట్లాడుతూ కాలానుగుణంగా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం అత్యంత అవసరమని తెలిపారు. ప్రతిభ ఉన్నప్పటికీ ఉపాధి అవకాశాలు పొందాలంటే నైపుణ్యాలు తప్పనిసరని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రెక్టార్ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతినాయుడు, స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ లోకనాథం, జిల్లా అధికారులు సులేమాన్, సునేష్, ట్రైనర్ దీప్తి, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యవసాయంలో ఆవిష్కరణలకు ఊతం

### తిరుపతిలో స్టార్టప్‌లకు రూ.1.01 కోట్లు



**తిరుపతి విద్య, మార్చి 26 ప్రభాతవార్త** వ్యవసాయ రంగంలో యువత ఆవిష్కరణలను ప్రోత్సహించే దిశగా కీలక అడుగు పడింది. ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని పోషణ ఇంక్యుబేటర్ ద్వారా 14 వ్యవసాయ స్టార్టప్‌లకు మొత్తం రూ.1.01 కోట్ల గ్రాంట్లు మంజూరు చేయడం విశేషం.ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం (ఆర్ఏఆర్ఎస్), తిరుపతిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీడ్ కేటగిరీలో 12 స్టార్టప్‌లు, ప్రీసీడ్ కేటగిరీలో 2 స్టార్టప్‌లు ఎంపికై ఆర్థిక సహాయం పొందాయి. కేంద్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ మద్దతుతో ఈ ప్రాజెక్ట్ అమలవుతోంది.ఈ సందర్భంగా ఎంపికైన స్టార్టప్‌లతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుని, వారి ఆవిష్కరణలకు సంస్థాగత మద్దతు అందించారు. స్టార్టప్ స్థాపకులు తమ సాంకేతిక ఆలోచనలను వివరించి, ఈ నిధులను ఉపయోగించి వ్యవసాయంలో నూతన మార్పులు తీసుకురావాలని సంకల్పం వ్యక్తం చేశారు.విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ ఆర్. శారదా జయలక్ష్మి దేవి వర్చువల్‌గా పాల్గొని, వ్యవసాయ రంగంలో సృజనాత్మక ఆలోచనలు అత్యంత అవసరమని పేర్కొన్నారు. పోషణ ఇంక్యుబేటర్ యువత ఆవిష్కరణలకు వేదికగా నిలుస్తోందని ఆమె అభిప్రాయపడ్డారు.ఆర్ఏఆర్ఎస్ సహాయ సంచాలకులు డాక్టర్ వి. సుమతి మాట్లాడుతూ, ఈ గ్రాంట్లు స్టార్టప్‌లను బలోపేతం చేసి రైతులకు ఉపయోగపడే సాంకేతిక పరిష్కారాల అభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోషణ ఇంక్యుబేటర్ ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ డాక్టర్ కదిరి మోహన్, వివిధ విభాగాల శాస్త్రవేత్తలు, అధికారులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షణ్‌పై కార్మికులకు అవగాహన సదస్సు



సూళ్లూరుపేట, మార్చి 26 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛ సర్వేక్షణ్ 2025-26లో భాగంగా మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం పారిశుధ్య కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ కె.చిన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ పరిశుభ్రమైన పరిసరాలు మన ఆరోగ్యానికి, సమాజ అభివృద్ధికి ఎంతో కీలకమని అన్నారు. అందరం సమైక్యంగా పనిచేస్తే స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో భాగస్వాములు అయ్యేందుకు దోహద పడుతుందని తెలిపారు. ప్రతినిత్యం పట్టణాన్ని శుభ్రపరిచే పారిశుధ్య కార్మికులను ఉద్దేశించి ఆరోగ్యపరమైన విషయాలు, మంచి వాతావరణంలో నివసించడం, విధులు నిర్వహించేటప్పుడు ప్రభుత్వం సరఫరా చేసిన పిపిఇ కిట్లను ధరించడం తప్పనిసరిగా పారిశుధ్య కార్మికులు అలవరచుకోవాలని సూచించారు. సూళ్లూరుపేట మున్సిపాలిటీని రాష్ట్రంలో మంచి ర్యాంకు సాధించేందుకు మున్సిపల్ కార్మికులతో పాటు సిబ్బంది, ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి దేవేంద్రరెడ్డి ఆదేశాలతో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ కె.రమేష్, శానిటరీ సెక్రటరీలు, మేస్త్రీలు, మెప్మా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సూళ్ళూరుపేట డివిజన్

## ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుపై డీఎస్పీ విచారణ



వాకాడు, మార్చి 26 ప్రభాతవార్త: మండలం అందలమాల గ్రామంలోని ఇటీవల దాడి ఘటనపై ఆదివారం నాయుడుపేట డిఎస్పి చెంచు బాబు బాధితుడు అయినా పుచ్చలపల్లి వెంకటరమణను దాడి చేసి గాయపరిచి,కుల పేరుతో దూషించారని కేసు నందు విచారణ చేపట్టారు. ఘటన స్థలాన్ని డి.ఎస్.పి పరిశీలించారు. బాధితుడు వెంకటరమణ ద్వారా వివరాలను తెలుసుకున్నారు. గ్రామస్థులతో కూడా మాట్లాడి వాస్తవ పరిస్థితులపై సమాచారం సేకరించారు. సాక్షుల వాంగ్మూలాల కూడా తీసుకున్నారు. బాధితుడికి న్యాయం చేస్తామని అన్నారు. డిఎస్పి చెంచు బాబు వెంట ఎస్సై నిఖిల్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఎస్సీ బాలికల హాస్టల్‌లో తనిఖీలు



నాయుడుపేట, మార్చి 26 ప్రభాతవార్త: పట్టణలో లోతువానిగుంటలో ఉన్న సాంఘిక సంక్షేమశాఖ బాలికల వసతి గృహాలను హాస్టల్ -1, హాస్టల్-2 తనిఖీలు నిర్వహించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీపతి బాబు బాలికల హాస్టల్‌లోని గదులు, వంటశాల, మరియు మరుగుదొడ్లను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. శ్రీపతి బాబు విద్యార్థులతో స్వయంగా మాట్లాడి, వారికి అందుతున్న భోజనం, ఇతర వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. భోజనం బాగుందని విద్యార్థులు చెప్పగా, కొంచెం కారం ఎక్కువ వేస్తున్నారని కొందరు విద్యార్థులు ఆయన దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన ఆయన, విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని వార్డెన్‌కు సూచించారు. అనంతరం హాస్టల్ ఆవరణలో ఉన్న కొన్ని సమస్యలను ఆయన గుర్తించారు. ముఖ్యంగా హాస్టల్ వెనుక వైపు ఉన్న ప్రహరీ గోడ ఎత్తు తక్కువగా ఉండటం వల్ల రాత్రి సమయాల్లో అసాంఘిక శక్తులు వచ్చే ప్రమాదం ఉందని అలాగే మరుగుదొడ్లలో టైల్స్ ఊడిపోయి ఉన్నాయని గమనించిన శ్రీపతి బాబు వీటన్నింటిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని కోరారు. ఈ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన నిధులు మంజూరు చేయించి హాస్టల్‌ను మోడల్ హాస్టల్‌గా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు. హాస్టల్ సిబ్బంది మరియు స్థానిక నాయకులు మోహన్ శివలు పాల్గొన్నారు.

## సూళ్లూరుపేట బార్ కౌన్సిల్ ఎన్నికలు ఏకగ్రీవం



సూళ్లూరుపేట, మార్చి 26 ప్రభాతవార్త: న్యాయవాదుల సంఘం ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. గురువారం జరిగిన ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా పంట్రంగం లక్ష్మయ్య, ఉపాధ్యక్షులుగా నత్తం శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా కొట్టే ధర్మప్రసాద్, సంయుక్త కార్యదర్శిగా చింతపూడి మురళీ, కోశాధికారిగా నలబోయిన చిట్టిబాబు, మహిళా సభ్యురాలుగా వేమనబోయిన సౌమ్యదేవి ఎన్నికయ్యారు. అలాగే కార్యనిర్వాహక సభ్యులుగా తిరుమూరు సుధాకర్‌రెడ్డి, విటి జలంధర్‌రెడ్డి, ఎన్.శ్రీరాములు యాదవ్, ఎం.సుదర్శన మొదలియార్, లొక్కు గణపతి, నాగరాజప్రసాద్, వల్లం విజయమ్మలు ఎన్నికయ్యారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : సీఐ



సూళ్లూరుపేట, మార్చి 26 ప్రభాతవార్త: తమిళనాడులో శాసనసభ ఎన్నికలు జరుగుతున్న దృష్ట్యా పక్క రాష్ట్ర ఆంధ్రా సరిహద్దు ప్రాంతమైన సూళ్లూరుపేట నియోజకవర్గంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిఐ ఎం.మురళీకృష్ణ గురువారం తెలిపారు. తమిళనాడు ఎన్నికల నేపథ్యంలో అక్కడి పోలీసులు కఠిన చర్యలు చేపట్టడంతో రౌడీషీటర్లు, గంజాయి ముఠాలు, అసాంఘిక శక్తులు సరిహద్దు ప్రాంతమైన సూళ్లూరుపేటలోకి వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలతో పాటు పోలీసు సిబ్బంది కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిరంతరం గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. తెలియని వారికి ఇళ్లు అద్దెకు ఇవ్వడం, లాడ్జిల్లో ఎటువంటి ఆధారాలు లేకుండా గదులు ఇవ్వడం వంటివి చేయవద్దంటూ ఆయన తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులకు సహకరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు ఈ విషయంలో జాగ్రత్తగా వ్యవహరించి, పోలీసులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ప్రజల సహకారంతోనే నేరాలు అదుపులోకి తీసుకురావడం జరుగుతుందని, ఇందుకు నూటికి నూరుశాతం ప్రజలు సహకరించాలని సీఐ మురళీకృష్ణ కోరారు.

## 2011 జనాభా ప్రకారం నియోజకవర్గ విభజన వద్దు

**- వైసిపి నియోజకవర్గం నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి**



వెంకటగిరి, మార్చి 26 ప్రభాతవార్త: 2011 జనాభా లెక్కల ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన చేయరాదని వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. త్వరితగతిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి కమిటీలను వేయాలని పార్టీ నాయకులు కార్యకర్తలకు సూచించారు. వెంకటగిరిలోనే ఎన్‌జేఆర్ భవనంలో పార్టీ నాయకులు కార్యకర్తలతో ఆయన కమిటీలు ఏర్పాటుపై సమీక్షించారు. పట్టణంలోని 25 వార్డులు, గ్రామాల్లో కమిటీల కోసం జాబితా సిద్ధం చేయాలని సూచించారు. మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి ఫోటోతో గుర్తింపు కార్డు ఇస్తారని తెలిపారు. నియోజకవర్గాల పునర్విభజన 2011 జనాభా ప్రకారం చేస్తున్నారని దీనికి ఎవరు ఒప్పుకోవడం లేదని కార్యకర్తలకు తెలిపారు. మహిళల రిజర్వేషన్ కూడా చేయాలని సూచించారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాలయ్య, పట్టణ కన్వీనర్ ప్రసాద్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు శ్రీనివాసులు, కళ్యాణి,పూజారి లక్ష్మి, నాయకులు హరికృష్ణ, సతీష్, దశరధ రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జనరల్ కౌన్సిల్ సభ్యులుగా మాజీ ఉద్యోగులు



సూళ్లూరుపేట, మార్చి 26 ప్రభాతవార్త: త్రివేండ్రంలో గురువారం నిర్వహించిన ఫెడరేషన్ ఆఫ్ ఇస్రో, డిఓఎస్ రిటైర్డ్ అసోసియేషన్ జనరల్ కౌన్సిల్ సమావేశంలో శ్రీహరికోటకు చెందిన మాజీ ఉద్యోగులు సభ్యులుగా ఎన్నికయ్యారు. సంపత్‌కుమార్ వైస్ ప్రెసిడెంట్, నాపా కుమారస్వామి జాయింట్ సెక్రటరీగా, కమిటీ సభ్యులుగా పి.సుబ్రహ్మణ్యంరెడ్డి, బి.విజయకుమారి, ఎం.ఆదిశేఖర్, సుదర్శన్‌రావు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన సభ్యులు షార్ రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమం కోసం తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఎన్నికైన సభ్యులకు శ్రీహరికోట రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ తరపున శుభాకాంక్షలు తెలిపారు.

## కార్యకర్తలకు అండగా ఉంటాం : ఎమ్మెల్యే



బాలాయపల్లి, మార్చి 26 ప్రభాతవార్త : పార్టీ నాయకులు కార్యకర్తలకు అండగా ఉంటామని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. మండలంలోని వాక్యం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు కొమ్మి గరిటయ్య ఇటీవల మరణించడంతో కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ నాయకులు కార్యకర్తలకు ఎప్పుడు తాను పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం నుండి అందవలసిన సహాయాన్ని అందిస్తానని తెలిపారు. అధైర్య పడాల్సిన అవసరం లేదని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు రాయి సత్యం నాయుడు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మస్తాన్ నాయుడు తదితరులు ఉన్నారు.

## కుట్టు మిషన్ల పంపిణీ



దొరవారిసత్రం, మార్చి 26 ప్రభాతవార్త: దొరవారిసత్రం మండలంలోని ఎంపీడీవో కార్యాలయం నందు గురువారం డిఆర్డిఏ కామెల్ సంస్థ సంయుక్తంగా వెనకబడిన ఎస్టీలకు 30రోజులు ట్రైనింగ్‌తో పాటు ఎమ్మెల్యే విజయ్‌శ్రీ చేతుల మీదుగా కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వెనకబడిన తరగతులైనటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వారికి ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా వారి కుటుంబాల్లో వెలుగు నింపడమే ప్రధాన లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యామెల్ సంస్థ ఈశ్వరమ్మ, స్థానిక తాసిల్దార్ శైలుకుమారి, ఎంపీడీవో గోవర్ధన్, ఎంపీపీ గోపాల్ రెడ్డి, వేమశన శ్రీనివాస్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# హైద్రాబాదిచే మోసపోయిన... గ్రామీణ శాస్త్రవేత్తలు

## -కారాకొల్లు యువకులకు కుచ్చు టోపి... పోలీసులతో బెదిరింపులు



హైద్రాబాది ఫిర్యాదుతో డివిజన్‌లోని పోలీసులు మోహరించిన దృశ్యం

తొట్టంబేడు,మార్చి 26 ప్రభాతవార్త: మండలంలోని కారాకొల్లు.యువశాస్త్ర వేత్తల కార్ఖానా.ఇక్కడి యువకులు శాస్త్రాలను అధ్యయనం చేయలేదు.కానీ దోమల నివారణ మందు తయారు చేసారు. అలా అడవుల వెంట తిరుగుతూ అద్భుతాలు సృష్టిస్తున్నారు. వారికి శాస్త్ర పట్టాల్లేదు,డిగ్రీలు పుచ్చుకోలేదు. వారి మెదడుకు వచ్చిన పదునుతో సుమారు పాతికేళ్ళుగా ఎన్నో ప్రయోగాలు చేస్తున్నారు. ఇలా జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు.అవార్డులు అందుకున్నారు. అయితే వారు తయారు చేసిన 'భూ అమృత్' బాగా క్లిక్ అయ్యింది.దానిని ఓ ప్రైవేటు వ్యక్తితో కలసి వ్యాపారం సాగించారు. మూడు నెలల క్రితం వరకుస ఖ్యతగా ఉన్న వీరి మధ్య మనస్పర్థలు చోటు చేసుకున్నాయి. శ్రమ మాది.సోకులు మధ్యవర్తికా? అనే భావం వచ్చింది, పలు మార్లు పెద్దల వద్ద పంచాయతీలు జరిగాయి. అయితే హైద్రాబాది తన తెలివి తేటలతో సివిల్ కోర్టులో వ్యాజ్యం వేసారు. దానిని చేతబట్టుకొని స్థానిక నాయకులను మధ్యపెట్టి పోలీసులను రంగంలో దించినట్లు చర్చించుకుంటున్నారు. వివరాలను పరిశీలిస్తే, తొట్టంబేడు మండలం కారాకొల్లు గ్రామం యువకులు తమ మేధస్సుతో ప్రయోగాలు చేయటం మొదలెట్టారు. అడవులే వారి ప్రయోగశాలలు,అక్కడ ఆకులు అలుములే వారికి ముడి పదార్థాలుగా చేపట్టారు.ఎప్పుడూ లుంగీలు కట్టుకొని భుజాన టవల్ వేసుకొని తిరిగే వారి మైండ్ పాదరసం కన్నా వేగంగా పని చేస్తుంది.ఇక్కడ శాస్త్రవేత్తలు తయారు చేసిన భూఅమృతం బాగా మార్కెట్లో డిమాండ్‌పెరిగింది.

**జీవామృతం పంట పొలాలకు సంజీవని:**

యువ శాస్త్రవేత్తలు ప్రయోగాలు చేస్తూ చేస్తూ ఓ అద్భుతమైన ఉత్పత్తిని తీసుకురాగలిగారు. దాని పేరే జీవామృతం. ఇది పంటలకు యూరియా కన్నా మిన్నగా పని చేయటంతో యువశాస్త్రవేత్తల రాత మారింది.ఇది వరి పంటకు ఆశించే తెగుళ్ళను అరికట్టింది. దిగుబడి పెరిగింది.చీడ పీడలను అరికట్టగల్గింది. దాంతో దీనిని మార్కెటింగ్ చేయటానికి హైద్రాబాద్‌కు చెందిన ఓ వ్యాపారి ముందుకు వచ్చినట్లు సమాచారం.అయితే ఇరువురు కలసి వ్యాపారం చేయటంతో లాబాలు గణనీ యంగా వచ్చాయి.హైదరాబాదుకు చెందిన దుర్గా ప్రసాద్ మార్కెటింగ్ చేయటంలో కీలకంగా వ్యవహా రించారు. సరకులు తీసుకెళ్ళి అమ్ముకుంటూ శాస్త్రవేత్తల నుంచి సుమారు రూ.5కోట్లు సరకులు తీసుకొని సొమ్ములు చెల్లించలేదని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.ఈ సంఘటనకు సంబంధించి పలు మార్లు పంచాయతీలు జరిగినాయి. త్వరలోనే సొమ్ములు చెల్లిస్తామంటూ ఇక్కడ నమ్మబలికి వెళ్ళిన హైద్రాబాది కోర్టు నాశ్రయించి ప్రాడెక్టే తమదిగా కోర్టునునమ్మించి దాని ఆధారంగా స్థానికంగా ఉన్న నాయకులను తప్పుదారి పట్టించి పోలీసుల సహాయం పొందినట్లు వినబడుతుంది.అయితే ఆతనితో శాస్త్రవేత్తలు చేసుకున్న ఒప్పందం రెండు నెలల క్రితమే కాలం చెల్లింది.కానీ కోర్టు ముసుగులో ఇక్కడ శాంతి భద్రతలకు ముప్పు వాటిల్లే లా గురువారం హల్ చల్ చేసారు. పోలీసులతో భూఅమృతం ఫ్యాక్టరీ వద్ద చేరుకొని రాద్ధాంతం సృష్టించారు. అయితే అక్కడ పోలీసులు పికెటింగ్ ఏర్పాటు చేసారు.ఈ ప్రాజెక్టుకు ఆద్యుడైన చంద్రశేఖర్‌నాయుడును బయట నుంచి వచ్చిన (హైద్రాబాద్‌కు చెందిన వ్యక్తులు) హైదరాబాది వారి సహచరులు పోలీసులతో బెదిరించినట్లు సమాచారం, అయితే బయటి వ్యక్తులు వచ్చిన తోడనే శ్రీకాళహస్తిలోని సబ్‌డివిజన్‌లోని పోలీసులందరూ వాస్తవాలు తెలుసుకోకుండా ఫ్యాక్టరీ వద్దకు చేరుకోవటంతో ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. కారాకొల్లు శాస్త్రవేత్తలకు సంబంధించి శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ప్రజలకు ఎంతో అవగాహన ఉండటంతో గురువారం నాటి చర్యలపై పెదవి విప్పారు.

**ఎన్నో సన్మానాలు:**

కారాకొల్లుకు చెందిన ఎలాంటి డిగ్రీలు లేని సామాజిక అవగాహన ఉన్న శాస్త్రవేత్తల కీషితో ఎన్నో అవార్డులు అందుకున్నారు. అంతేకాక జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్,విద్యుత్‌శాఖ సిఎండి శివశంకర్ గ్రామీణ శాస్త్రవేత్తల చొరవ కృషిని అభినందిస్తూ సత్కరించారు.యువకుల కృషిని ప్రశంసిస్తూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అభినందించారు. చంద్రశేఖర్‌నాయుడుకు రాష్ట్ర పతి అవార్డు కూడా వచ్చింది.ఈ వివాదాలకు సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో గురువారం కారాకొల్లు యువకులు స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డికి సమాచారం వివరించినట్లు తెలిసింది.

## రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం



పెళ్లకూరు, మార్చి 26 ప్రభాతవార్త: రైతుల సంక్షేమం కోసం వారి అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని ఎమ్మెల్యే విజయశ్రీ అన్నారు. గురువారం నాడు పెళ్లకూరు మండలంలోని పాలచ్చురు పంచాయతీలో ఏర్పాటు చేసిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొని అన్నదాత సుఖీభవ ద్వారా లబ్ధి పొందిన రైతులతో ముచ్చటించారు. రైతులకు యూరియా సరఫరా విషయంలో వైసిపి పార్టీ వాళ్లు చేసిన అసత్య ప్రసారాలను తుంగలో తొక్కి ఎప్పుడు లేని విధంగా అధిక దిగుబడులు సాధించి రైతులు ఎక్కువ లాభాలు పొందారని కూటమి ప్రభుత్వం రైతుల విషయంలో చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. రైతులు కూడా వ్యవసాయంలో పాత మూస పద్ధతుల్లో కాకుండా అధునాతన పద్ధతుల ద్వారా వ్యవసాయం చేస్తూ రసాయన ఎరువులను తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెళ్లకూరు మండల తెదేపా అధ్యక్షులు సంచి కృష్ణయ్య, వేలూరు మురళి కృష్ణారెడ్డి, కందమూడి శివకుమార్, చైతన్య కృష్ణారెడ్డి, తహసిల్దార్ సిహెచ్ హరికృష్ణ, ఎంపీడీవో ప్రమీలారాణి, వ్యవసాయ అధికారిణి విజయభారతి, అనిల్ రెడ్డి, మాధవరెడ్డి, పెంచలయ్య, కోట రమేష్, పాల్గొన్నారు.

## రోడ్లు పట్టించుకోని మున్సిపల్ అధికారులు



నాయుడుపేట, మార్చి 26 ప్రభాతవార్త : పట్టణంలోని పలు ప్రధాన రహదారులు దుమ్ము కొట్టుకుపోతు న్నాయి. దీనితో ఆయా మార్గాల వెంట వెళ్లే పాదచారులు,పట్టణ ప్రజలు, ద్విచక్ర వాహనసోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణంలోని శివారు ప్రాంతమైన గోమతి సెంటర్ నుండి గాంధీ మందిరం పార్కు వరకు ఉన్న ప్రధాన రహదారిపై భారీ వాహనాలు వెళ్లే సమయంలో విపరీతమైన దుమ్ము దూళి వ్యాపిస్తుంది. మండలంలోని మేనకూరు సెజ్‌లోని పరిశ్రమలకు నిత్యం వందలాది భారీ వాహనాలు ఈ మార్గం వెంట వెళ్తున్నాయి. రోడ్డుకు ఇరువైపులా మట్టి పేరుకుపోయి ఉండడంతో భారీ వాహనాలు వెళ్లే సమయంలో విపరీతమైన దుమ్ము వ్యాపిస్తుంది. ఈ సందర్భంలో ఆ మార్గం వెంట వెళ్లే పాదచారుల కళ్ళు దుమ్ము దూళితో నిండిపోతున్నాయి. ఇకనైనా మున్సిపల్ అధికారులు చొరవ చూపి పేరుకుపోయిన మట్టి,దుమ్మును తొలగించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## మొబైల్ మెడికల్ యూనిట్ వాహనాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్



తిరుపతి, మార్చి 24 ప్రభాతవార్త: మీ ఇంటికి మీ డాక్టర్.. ప్రాజెక్టులో భాగంగా మొబైల్ మెడికల్ యూనిట్ వాహనాన్ని అందుబాటులోకి తీసుకు రావడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం తిరుపతి మెటర్నిటీ ఆసుపత్రి ప్రాంగణంలో ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన "మీ ఇంటికి మీ డాక్టర్ " ప్రాజెక్టులో భాగంగా మొబైల్ మెడికల్ యూనిట్ ఇండియా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ శ్రీహరి రావు, డిఎంహెచ్వో బాలకృష్ణ నాయక్‌తో ప్రారంభించిన జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామీణ సంరక్షణ బలోపేతం చేసే దిశగా.. తిరుపతి జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో, ఆర్ ఈ సీ రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ సహకారంతో "మీ ఇంటికి మీ డాక్టర్" అనే కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ వైద్య వాహనంను అందుబాటులోకి తీసుకువచ్చామని చెప్పారు. ఈ వాహనం ప్రధానంగా అత్యంత వెనుకబడిన వర్గాలు అయిన ఎస్సీ, ఎస్టీ నివాస ప్రాంతాలకు చేరుకొని, రోజుకు సుమారు 100 మంది రోగులకు అవుట్ పేషెంట్ సేవలు మరియు అవసరమైన మందులను అందించే విధంగా రూపకల్పన చేయబడిందన్నారు. ఈ వాహనంలో ఒక డ్రైవర్‌తో పాటు ఇద్దరు ఫార్మసిస్టులు, ఒక స్టాఫ్ నర్స్, ఒక వైద్యుడు అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రతిరోజూ నిర్దిష్ట షెడ్యూల్ ప్రకారం రెండు నుంచి మూడు గ్రామాలకు వెళ్లి వైద్య సేవలు అందించేందుకు ఈ బృందం పనిచేస్తుందని తెలిపారు. ప్రభు సుమారు రూ 8.40 కోట్ల వ్యయంతో రాష్ట్రంలోని ఏడు జిల్లాల్లో మాత్రమే ఈ వాహనాలను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, అందులో తిరుపతి జిల్లా ను ఒకటిగా ఎంపిక కావడం విశేషమని తెలిపారు. తిరుపతిలో ఇటీవల గౌరవ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ గారి చేతుల మీదుగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పూర్తి స్థాయి ఆధునిక బ్లడ్ బ్యాంక్ ను ప్రారంభించామని తెలిపారు. ఈ బ్లడ్ బ్యాంక్‌లో అన్ని రకాల రక్త గ్రూపులు అందుబాటులో ఉండటంతో పాటు, ప్లేట్లెట్లు, ప్లాస్మా వంటి భాగాలను వేరు చేసే ఆధునిక యంత్రాలు (కంపోనెంట్ సెపరేటర్) ఉన్నాయని అన్నారు. త్వరలో మొబైల్ బ్లడ్ బ్యాంక్‌ను కూడా ప్రారంభించి, కళాశాలలు మరియు ప్రధాన సంస్థలకు తీసుకెళ్లి రక్తదానాన్ని ప్రోత్సహిస్తూ అవసరమైన రక్తాన్ని అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఆరోగ్య శాఖ సిబ్బంది సమన్వయంతో ఎంతో చురుకుగా పనిచేస్తున్నారని, ఈ కార్యక్రమం అనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు ఏర్పాటు చేసిన బ్లడ్ స్టోరేజ్ సెంటర్ లోని బ్లడ్ డొనేట్ రూమ్‌లను సందర్శించిన జిల్లా కలెక్టర్.

## తప్పులు జరగకుండా భూముల... రీసర్వే సక్రమంగా నిర్వహించాలి

**ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్**



పుత్తూరు (నగరి), మార్చి 26 ప్రభాతవార్త : ఎటువంటి తప్పులు, పొరపాట్లు జరగకుండా భూముల రీ సర్వే నిర్వహించాలని ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ రెవెన్యూ శాఖాధికారులను ఆదేశించారు. గురువారం నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయ ఆవరణలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రీ సర్వే విషయాన్ని సీరియస్‌గా పరిగణిస్తోందని తెలిపారు. అందువల్ల రెవెన్యూ శాఖాధికారులు ప్రజలు సంతృప్తి చెందే విధంగా రీ సర్వే సక్రమంగా నిర్వహించాల్సి వుందన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా రీ సర్వే సక్రమంగా నిర్వహించేందుకు అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అనంతరం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులను ఎమ్మెల్యేకు దరఖాస్తుల రూపంలో అందించారు. అప్పటికప్పుడే ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో చర్చించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో నగరి తహశీల్దారు రవికుమార్ తదితర వివిధ విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి సంతోషంగా జరుపుకోవాలి

**- జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు**



తిరుపతి, మార్చి 26 ప్రభాతవార్త: ఆధ్యాత్మిక నగరం, పుణ్యక్షేత్రాలకు నిలయమైన తిరుపతి జిల్లా ప్రజలు, పోలీస్ సిబ్బందికి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు శ్రీరామనవమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పవిత్ర పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, శాంతి, సౌభాగ్యం నింపాలని ఆకాంక్షి ంచారు. పండుగ సందర్భంగా దేవాలయాలు, ర్యాలీలు జరిగే ప్రాంతాల్లో విస్తృత భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సీసీటీవీ, డ్రోన్ పర్యవేక్షణతో పాటు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు వెంటనే డయల్ 112 కు సమాచారం అందించాలని కోరారు.

## ప్రాణదాన పథకం ద్వారా రూ. 5 లక్షల విలువైన వైద్యం

తిరుపతి హెల్త్,మార్చి 24 ప్రభాతవార్త: శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్)లో పశ్చిమ గోదావరి జిల్లా, కోయ్యలగూడెం మండలం, సారిపల్లి గ్రామంకు చెందిన వై.వెంకట సత్యవతి (17) అనే పేద పేషంట్‌కు ఎస్వీ ప్రాణదానం పథకం క్రింద రూ. 5 లక్షల విలువైన వైద్యాన్ని ఉచితంగా అందించినట్లు స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా. ఆర్.వి.కుమార్ తెలియజేశారు. స్విమ్స్ న్యూరోసర్జరీ, సి.టి.సర్జరీ, గ్యాస్ట్రోఎంట్రాలజీ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో విజయవంతంగా శస్త్ర చికిత్స నిర్వహించి పేషంట్ కోలుకున్న అనంతరం గురువారం డిశ్చార్జ్ చేసారు. ఈ సందర్భంగా రోగి, వారి కుటుంబ సభ్యులు డైరెక్టర్‌ని కలిసి టిటిడి యాజమాన్యానికి, స్విమ్స్ వైద్యబృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్విమ్స్ సంచాలకులు ఉపకులపతి డా. ఆర్.వి.కుమార్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా స్విమ్స్ సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందిస్తోందని తెలిపారు. వై.వెంకట సత్యవతి అనే పేషెంట్‌కు వెన్నుముక ట్యూబర్ క్లోసిస్ (టి,బి) వచ్చి కాళ్ళు చచ్చుబడిపోవడం వలన నడవలేని స్థితిలో స్విమ్స్‌కు రావడం జరిగిందన్నారు. వైద్యులు పరీక్షించి ఆపరేషన్‌ను నిర్వహించిన తరువాత సాధారణంగా నడవడం మొదలుపెట్టిందని చెప్పారు. ఆ తరువాత మరిన్ని పరీక్షలు కోసం పాథాలజీ విభాగానికి టెస్ట్‌కు (బయాప్సి) పంపించిన తరువాత క్యాన్సర్ వ్యాధి కూడా వుందని తెలిసిందని తెలిపారు. వ్యాధి ముదరడం వల్ల రెండవసారి చాలా సంక్లిష్టమైన వెన్నుముక ఆపరేషన్ అవసరం అయ్యిందన్నారు. స్విమ్స్‌లో మల్టీ డిసిప్లీనరీ సూపర్ స్పెషాలిటీ విభాగాలు అందుబాటులో వుండటం, మానవసేవే మాధవసేవగా భావించి పలువురు దాతలు ఎస్.వి. ప్రాణదాన ట్రస్టుకి విరాళాలు ఇవ్వడం కారణంగానే పేద రోగులకు అత్యుత్తమ వైద్యం ఉచితంగా అందించేందుకు వీలౌతోందని వెల్లడించారు. స్విమ్స్‌కు ఆర్థిక సహాయం అందించి సహకరిస్తున్న టి.టి.డి. ఛైర్మన్ బి.ఆర్.నాయుడు, ఇ.ఓ.ముద్దాడ రవిచంద్ర ఐ.ఏ.ఎస్, జె.ఇ.ఓ (విద్య మరియు వైద్యం) డా శరత్‌లకు, ఇతర అధికారులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఇలాంటి సమస్యలతో బాధపడుతున్న వారికి స్విమ్స్‌లో ఆత్యాధునిక వైద్య సౌకర్యాలు అందుబాటులో వున్నాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# విద్యార్థులకు భద్రతపై అవగాహన

## స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం



శ్రీకాళహస్తి, మార్చి 26 ప్రభాతవార్త

ఆరుద్ర నక్షత్రం సందర్భంగా గురువారం రాత్రి స్వామి అమ్మవార్లను కన్నుల పండువగా గ్రామోత్సవం నిర్వహించారు. ఉదయం నుంచి ఊరందూరు గ్రామం లోనూ, పానగల్‌లోనూ ప్రజలచే పూజలు, హారతులందుకున్న స్వామి అమ్మవార్లను గ్రామోత్సవం నిర్వహించారు. స్వామి అమ్మవార్లు ఆలయానికి రాగా అక్కడ అలంకార మండపంలో ముస్తాబు చేసి గ్రామోత్సవం నిర్వహించారు. ఉత్సవంతో పాటు టెంపుల్ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి సారథ్యంలో రాజాలపర్యవేక్షణలో గ్రామోత్సవం సాగింది, ఉత్సవం నాలుగుమాడావీధుల్లో సాగింది.

# 9వ బెటాలియన్‌చే మాక్ డ్రిల్

ఏర్పేడు, మార్చి 26 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని పల్లం పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం 9వ బెటాలియన్ ఎస్‌డిఆర్‌ఎఫ్ సిబ్బందిచే 'భద్రతపై అవగాహనకార్యక్రమాలను నిర్వహించారు. అలాగే మాక్‌డ్రిల్ నిర్వహించారు. బెటాలియన్ కమాండెంట్ ఇఎస్ సాయి ప్రసాద్ మార్గదర్శకత్వాన అసిస్టెంట్ కమాండెంట్ బి ఆనంద్‌ఖన్నా పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రమాదాలు, వరదలు, భూకంపాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలో ప్రాక్టికల్‌గా వివరించారు. మాక్ ఎక్సర్‌సైజ్‌లో భాగంగా రక్షణ చర్యలు, ప్రథమ చికిత్స, సురక్షితంగా బయటకు వెళ్లే విధానం అనేక అంశాలపై ప్రదర్శనలు జరిపి విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాక్ డ్రిల్‌ను విద్యార్థులు ఆసక్తికరంగా తిలకించారు. ఈ ప్రదర్శనలు ఎంతో ఉపయోగకరంగా మారాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. ఆనంద్ బెటాలియన్ కు ధన్యవాదాలు తెలిపారు.

# ఈశ్వరరెడ్డిని పరామర్శించిన నాయకులు



శ్రీకాళహస్తి రూరల్, మార్చి 26 ప్రభాతవార్త

శ్రీకాళహస్తిమండలంలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు తాటిపర్తి ఈశ్వర్‌రెడ్డి సర్జరీ చేయించుకొని చికిత్స పొందుతుండగా ఆయన్ను కూటమి నాయకులు పరామర్శించారు. గురువారం శాసన సభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి, రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ కుమార్‌లు పరామర్శిం చారు శ్రీకాళహస్తిమండలంఎంపేడు గ్రామాని కి చెందిన ఆయన మండలంలో పార్టీకి కీలకంగా ఉన్నారు.

# విద్యార్థులతో కలసి భోజనం చేసిన ఎంఎల్‌ఏ

శ్రీకాళహస్తిరూరల్, మార్చి 26 ప్రభాతవార్త



డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకంలో గురువారం శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి విద్యార్థులతో కలసి భోజనం చేసారు. ప్రభుత్వం ప్రతి నెల ఒకసారి ప్రభుత్వం అమలు చేస్తున్న భోజన పథకాల్లో పాల్గొని రుచి చూడాలని విద్యార్థులతో కలసి భోజనం చేయాలని ఆదేశించారు. ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తి శాసనసభ్యుడు సుదీర్‌రెడ్డి శ్రీకాళహస్తి మండలంలోని అక్కుర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమలు జరుగుతున్న మధ్యాహ్నం భోజనం పథకాన్ని తనిఖీ చేసారు. విద్యార్థులతో కలసి భోజనం చేసారు. పలుసూచనలు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు పాఠశాల పున: ప్రారంభం నాటికి విద్యార్థులకు స్వచ్ఛమైన నీటిని అందించుటకు ఏర్పాటు చేస్తామన్నారు. విద్యార్థులకు చక్కటి ప్లేగ్రౌండ్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంఎల్‌ఏతో పాటు రంగినేని చెంచయ్యనాయుడు తాటిపర్తి రవీంద్రరెడ్డి, పార్టీ అధ్యక్షుడు కృష్ణయాదవ్, కన్నలి ప్రతాప్‌రెడ్డి, సుదర్శనం రెడ్డి, ఎంఇఒ బాలయ్య, ప్రధానోపాధ్యాయురాలు జయకుమారి ఉ పాధ్యాయుల, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేడు శ్రీరామచంద్రుని కళ్యాణోత్సవం

శ్రీకాళహస్తి, మార్చి 26 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న నెహ్రూవీధిలోని రాముల వారి మందిరంలో శుక్రవారం స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం కన్నుల పండువగా నిర్వహించుటకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఇప్పటికే ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దారు. విద్యుత్‌దీపాల అలంకారంతో ముస్తాబు చేసారు. ఈ ఏడాది కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఇఓ బికె వెంకటేశులు ఇంజనీరింగ్ శాఖతో కలసి పరిశీలించారు. ట్రాఫిక్‌ను మళ్లించుటకుసిఐప్రకాష్‌కుమార్‌తో సమీక్షించారు.

# ఎస్వీయూలో ఈవాహనాల ప్రాధాన్యతపై అవగాహన



తిరుపతి విద్య మార్చి 26 ప్రభాతవార్త

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో రూసా 2.0 కింద భారతదేశంలో సుస్థిర రవాణా వ్యవస్థ విద్యుత్ వాహనాలను స్వీకరించడంలో భాగస్వాముల అభిప్రాయాలు, సమస్యలు అనే అంశంపై నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సు ముగింపు సమావేశం సెనేట్ హాల్లో జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న రెక్టార్ ఆచార్య అప్పారావు మాట్లాడుతూ విద్యుత్ వాహనాల ఉత్పత్తి, వినియోగం, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, ఖర్చులు, బ్యాటరీల కాలపరిమితి, రీచార్జింగ్ సదుపాయాలపై అవగాహన కల్పించారు. కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ డీన్ ఆచార్య మోహన్ రెడ్డి పర్యావరణ కాలుష్యం తగ్గించడంలో విద్యుత్ వాహనాల అవసరాన్ని వివరించారు. ప్రిన్సిపాల్ ఆచార్య ఎం. వెంకటేశ్వర్లు విద్యుత్ వాహనాల భవిష్యత్తు, సమస్యలపై మాట్లాడారు. ఈ సందర్భంగా ఐఐటీ తిరుపతి నుంచి వచ్చిన వరుణ్, ఢిల్లీ వంటి నగరాల్లో కాలుష్య నియంత్రణలో విద్యుత్ వాహనాల ప్రాధాన్యతను వివరించారు. కామర్స్ విభాగాధిపతి ఆచార్య జయచంద్ర అధ్యక్షత వహించిన ఈ సదస్సులో బజాజ్ చేతక్, మారుతీ సుజుకి ప్రతినిధులు పాల్గొన్నారు. పరిశోధకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# పన్నూరులో పొలంబడి

విజయపురం, మార్చి 26 ప్రభాతవార్త:



మండలంలోని పన్నూరులో గురువారం రైతులకు పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారిణి రజనీకుమారి మాట్లాడుతూ సీజనల్ పంటలపై అవగాహన కల్పించారు. వేసవిలో చేయాల్సిన పంటలపై, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. జాతీయ నూనె గింజల అభివృద్ధి పథకం గురించి వివరించారు. కార్యక్రమంలో ఏఈవోలు, పలువురు రైతులు పాల్గొన్నారు.

# 1 నుంచి శుకబ్రహ్మాశ్రమంలో 28వ ఆరాధోత్సవాలు



శ్రీకాళహస్తి, మార్చి 26 ప్రభాతవార్త

శ్రీకాళహస్తిలోని స్వర్ణముఖి జీవనది తీరాన వెలసిన శ్రీ శుకబ్రహ్మాశ్రమంలో వార్షికోత్సవాలు ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమౌతాయని ఇందుకు ఏర్పాట్లు చేపట్టామని ఆశ్రమ పీఠాధిపతి విద్యాస్వరూపానందగిరి స్వామి గురువారం తెలిపారు. 76 సంవత్సరాలుగా సామాన్యులను ఆద్యాత్మిక చింతన వైపు నడుపబడుతున్న ఆశ్రమం అన్నారు. మలయాళ స్వామి ఆశీర్వచనాలతో 1950లో ఏర్పాటు చేసి ఆశ్రమం వ్యవస్థాపకులు రచించిన గీతా మకరందం పండిత పామరులనే కాకుండా విదేశీ వాసులను కూడా ఆకట్టుకుంది. ఆయన 28వ పుణ్యారాధన, 113వ జన్మదిన వేడుకలను బారీ ఎత్తున భక్తుల భాగస్వామ్యంతో నిర్వహించనున్నట్లు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా సాధువులను ఆహ్వానించామన్నారు. ఐదు రోజుల పాటు జరిగే మహోత్సవాలలో భక్తులు విరివిగా పాల్గొనాలని స్వామి పిలుపు నిచ్చారు. ఏప్రిల్ 3న ఆశ్రమ 76వ వార్షికోత్సవం, 4న సద్గురు సేవా ట్రస్టు వార్షికోత్సవాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ముఖ్యఅతిథులుగా స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి, ఎంఎల్‌సి సిపాయి సుబ్రమణ్యంలు హాజరౌతారని స్వామి వివరించారు.

# శ్రీకాళహస్తి విద్యుత్ సబ్‌డివిజన్ ఏర్పాటుకు చర్చలు



## గ్రామాల్లో విద్యుత్ కష్టాలకు చెక్

శ్రీకాళహస్తి మార్చి 26 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలకు, గ్రామాల్లో రైతులకు విద్యుత్ కష్టాలు తీరనున్నాయి. ఈ నేపధ్యంలో గురువారం శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి విద్యుత్‌శాఖ సిఎండి శివశంకర్‌తో ఆయన భేటి అయ్యారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం వ్యవసాయక ప్రాధాన్యత కల్గిన ప్రాంతమని ఎంఎల్‌ఏ సిఎండి దృష్టికి తెచ్చారు. అంతేకాక ఈ నియోజకవర్గంలో సుమారు 250 గ్రామాలున్నాయని ఇక్కడ రబీ, ఖరీఫ్ సీజన్‌లో విస్తారంగా పంటలు పండిస్తారని ఒక్కొక్క సీజన్‌లో సుమారు 32వేల హెక్టార్లలో పంటలు పండిస్తారని వివరించారు. ఇక్కడి రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎంఎల్‌ఏ సుధీర్‌రెడ్డి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు దృష్టికి తెచ్చారు. ఆయనకు ఈ ప్రాంతాలపై అవగాహన ఉండటంతో ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి శివశంకర్‌కు దిశ దేశ నిర్దేశం చేస్తూ శాసనసభ్యుడు సుదీర్‌రెడ్డిని చర్చించమని ఆదేశించారు. ఆయన ఆదేశాలతో సుదీర్‌రెడ్డి గురువారం సిఎండిని కలసి సుదీర్ఘంగా చర్చించారు. ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తిని ప్రధాన కేంద్రంగా చేస్తూ వెంకటగిరిని ఽకూడా సబ్‌డివిజన్‌లో చేరుస్తూ ప్రత్యేక విద్యుత్ సబ్‌డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేయాలని కోరారు. ఇక్కడ విద్యుత్ పరంగా చిన్నపాటి సమస్య వచ్చినా ఇతర ప్రాంతాలపై ఆధారపడాల్సి వస్తుందన్నారు.

***పరిశ్రమలు అధికం:***

శ్రీకాళహస్తి నియోజకవర్గం పుణ్యక్షేత్రమే కాకుండా వ్యాపార కేంద్రమే కాకుండా పరిశ్రమలకు నిలయంగా ఉందన్నారు. సుమారు 50కి పైగా పరిశ్రలు స్థాపించబడి ఉన్నాయి. ఇంకా ఈ ప్రాంతాలను పారిశ్రామిక కారిడార్‌గా అభివృద్ధి పరచుటకు ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఆదేశించారు. దాంతో ఇక్కడ ప్రత్యేక విద్యుత్ సబ్‌డివిజన్ ఏర్పాటు చేయాల్సి ఉందని సిఎండి దృష్టికి ఎంఎల్‌ఏ తీసుకువచ్చారు. ముఖ్యమంత్రి ఆదేశాలు ఎంఎల్‌ఏ చొరవతో 'శ్రీకాళహస్తి విద్యుత్ సబ్‌డివిజన్' ఏర్పాటు చేయటానికి సానుకూలంగా స్పందించినట్లు వివరించారు.

# వృద్ధాశ్రమానికి ఇన్వెర్టర్ బహూకరణ

ఏర్పేడు, మార్చి 26 ప్రభాతవార్త



ఏర్పేడు మండలంలోని పాపానాయుడుపేటలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమా నికి ఫేమ్ ఫౌండేషన్ సారథ్యంలోఇన్వెర్టర్‌ను బహూ కరించారు. గురువారం ఆశ్రమంలో రా బోవు వేస వి ని దృష్టిలో ఉంచుకొని ఫౌండేషన్ నిర్వా హకులు అబ్దుల్ రహీం సామాజిక కార్యక్రమాల్లో భాగంగా ఈ వితరణ ఇచ్చినట్లు వివరించారు. ఇక్కడ నిత్యం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడటంతో వృద్దులు ఎండలకు తట్టుకోలేక పోతున్నారని గమనించిన ఆయన తన వంతు సహాయంగా ఈ ఇన్వెర్టర్‌ను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కృష్ణప్ప మొదలి, అర్జున్‌బాబు, రోశయ్య, కృష్ణయ్య, అన్నాదొరై, రవి కుమార్, లోకేష్, సురేష్, శ్రీనివాసులు, సోమశేఖర్ ఎర్రబాబు, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నిర్వాహకులు దాతలకు ధన్యవాదాలు తెలిపారు. వృద్దులు ఆశీర్వదించారు.

# ఖాళీస్థలాల్లో షాపు రూములు నిర్మించండి: డిపో ఆదాయాలు పెంచండి



శ్రీకాళహస్తి, మార్చి 26 ప్రభాత వార్త

శ్రీకాళహస్తి ఆర్‌టిసి బస్టాండు ఆవరణలో ఎక్కడ ఖాళీ స్థలం ఉన్నా అక్కడ షాపులు నిర్మించి డిపో ఆదాయాలను ఎపెంచాలని కడప జోన్ ఈడి రాఘవకుమార్ స్థానిక అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన శ్రీకాళహస్తి ఆర్‌టిసి డిపోను సందర్శించారు. ఈ సందర్భంగా ఇక్కడ బస్టాండు 1979లో ఏర్పాటు చేయబడిందని ఆవరణ అంతా సుమారు 12 ఎకరాల్లో ఉండటం గమనించారు. అయితే ఈ డిపో ఆదాయాలను ఎపెంచుకొనుటకు చక్కటి అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. బస్టాండు ఆవరణ అంతా కలయజూసారు. ఇక్కడ పలు చోట్ల షాపింగ్ నిర్మిస్తే ప్రయాణీకులకు ప్రయోజనకరంగా ఉంటుందని అలాగే డిపోకు ఆదాయ మార్గాలు పెరుగుతాయని వివరించారు. స్థానిక శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి చేసిన కొన్ని సూచనలపై ఆయన స్పందించారు. వాటిని పరిశీలించారు. నెల్లూరు మార్గంలో ప్రయాణీకుల రద్దీ అధికంగా ఉన్నట్లు గమనించిన ఇడి రాఘవ కుమార్ ఈ మార్గంలో ఎందుకు బస్సులు ఎక్కువ నడపటం లేదని ప్రశ్నిస్తూ బస్సుల సంఖ్యను పెంచమని ఆదేశించారు. గ్యారేజ్‌లో సమస్యలు తిష్ట వేసాయని కార్మికుల సంక్షేమం దృష్ట్యా పరిష్కరించమని ఆదేశించారు. ఈ సందర్భంగా కార్మికులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగ అందరూ కలసికట్టుగా పని చేసినపుడే సంస్థలాభాల్లో ఉంటుంది కార్మికులు సుఖంగా ఉంటారని ఉపదేశించారు.

***సన్మానం:***

జోన్ ఇడి రాఘవకుమార్ శ్రీకాళహస్తి డిపోను సందర్శించిన సందర్భంగా ఆయన్ను స్థానిక యూనియన్ నాయకులు, సిబ్బంది అధికారులు సత్కరించారు. ఇడితో పాటు డిపిటిఓ జగదీష్, డెప్యూటి సిటిఎం విశ్వనాథ్, కడప ఇఇ పోతురాజు ఉన్నారు. డిపో మేనేజర్ రేవతి సారధ్యంలో ఏర్పాటు పర్యవేక్షించారు. సూపరింటెండెంట్ మారయ్య ఎంఎఫ్ ఎసి చక్రవర్తి, పివి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. వారి పర్యటనకు నిదర్శనంగా డిపో ఆవరణలో చెట్టు నాటారు.

# గీతం పాఠశాలలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

***తిరుపతి విద్య, మార్చి 26 ప్రభాతవార్త*** గీతం పాఠశాలలో శ్రీరామనవమి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో,



ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సాంప్రదాయ విలువలు, ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించారు. కార్యక్రమం భగవాన్ శ్రీరాముడికి ప్రార్థనలతో ప్రారంభమైంది. అనంతరం విద్యార్థులు శ్రీరాముని ఆదర్శ జీవన విధానాన్ని ప్రతిబింబించే నాటికలు, భక్తి గీతాలు, ప్రసంగాలు, రామాయణ ఘట్టాలను ప్రదర్శించారు. సంప్రదాయ దుస్తుల్లో పాల్గొన్న విద్యార్థులతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డా. తమ్మినేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు సత్యం, ధర్మం మార్గంలో నడవాలని సూచించారు. చైర్‌పర్సన్ పాలడుగు విజయ విద్యార్థులతో మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందించుకోవాలని ఆకాంక్షించారు.

# ఎస్‌జీఎస్ ఆర్ట్స్ కళాశాలలో సైబర్ క్రైమ్, యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమం

***తిరుపతి విద్య, మార్చి 26 ప్రభాతవార్త*** తిరుపతి ఎస్పీ శ్రీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు ఎస్‌జీఎస్



ఆర్ట్స్ కళాశాలలో సైబర్ క్రైమ్ మరియు యాంటీ డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమం అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎ. మనోహరాచారి, డీఎస్పీ (మహిళా పోలీస్ స్టేషన్) ఎం. శ్రీలత, సీఐ (లా అండ్ ఆర్డర్) తమీమ్ అహ్మద్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎ. మనోహరాచారి మాట్లాడుతూ విద్యార్థులు స్పష్టమైన లక్ష్యాన్ని నిర్ణయించుకుని దిశగా కృషి చేయాలని సూచించారు. లక్ష్య సాధనలో ఎదురయ్యే అవరోధాలను అధిగమించాలని, అపరిచిత ఏపీకే ఫైళ్ల వినియోగం మానుకోవాలని హెచ్చరించారు. డీఎస్పీ ఎం. శ్రీలత మాట్లాడుతూ సైబర్ క్రైమ్ వల్ల జరిగే నష్టాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇంగ్లీష్ విభాగాధిపతి పి. చంద్రయ్య, డేటా సైన్స్ విభాగాధిపతి డా. పి. సృజన, బయోటెక్నాలజీ విభాగాధిపతి పి. సులోచన రాణి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విశిష్ట ఆచార్యునికి నివాళి.. 28న సంస్మరణ సభ

తిరుపతి విద్య, మార్చి 26 ప్రభాతవార్త

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖ విశ్రాంతాచార్యులు ఆచార్య జక్కంపూడి మునిరత్నం సంస్మరణ సభ ఈ నెల 28 న నిర్వహించనున్నారు. తెలుగు అధ్యయన శాఖలో గల ఆచార్య జీ ఎన్ రెడ్డి సెమినార్ హాల్లో ఉదయం 10:30 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభం కానుంది. తెలుగు అధ్యయన శాఖలో బోధన, పరిశోధన, రచన, అనువాద రంగాల్లో ఆచార్య జక్కంపూడి మునిరత్నం బహుముఖ ప్రజ్ఞను కనపరిచారు. తెలుగు విభాగంలోనే పీజీ, పిహెచ్ .డీ చేయడంతో పాటు అధ్యాపకులుగా సుదీర్ఘకాలం విశేష కృషి చేసిన ఆచార్య జక్కంపూడి ముని రత్నం కృషిని ఈ సందర్భంగా జ్ఞాపకం చేసుకోనున్నట్టు ఎస్వీయూ తెలుగు విభాగాధిపతి ఆచార్య ఆర్ రాజేశ్వరమ్మ తెలిపారు. ఆచార్య జక్కంపూడి మునిరత్నం తో కలిసి పని చేసిన సహ ఉద్యోగులు, పీజీ, పిహెచ్ .డీ చేసిన విద్యార్థులు, మిత్రులు, సాహిత్య వేత్తలు హాజరు కావాలని ఆచార్య రాజేశ్వరమ్మ కోరారు.

# కోఆపరేటివ్ బ్యాంక్ ఉద్యోగుల సమస్యలకు నా వంతు కృషి చేస్తా

## బిఎంఎస్ జిల్లా అధ్యక్షులు ఆకుల సుబ్రహ్మణ్యం సతీష్ రాయల్

***తిరుపతి కలెక్టరేట్, మార్చి 26 ప్రభాతవార్త :*** తిరుపతి కోపరేటివ్ బ్యాంక్ ఉద్యోగుల సమస్యల పరిష్కా



రానికి తన వంతు కృషి చేస్తానని భారతీయ మజ్దూర్ సంఘ్ జిల్లా అధ్యక్షులు ఆకుల సుబ్రహ్మణ్యం సతీష్ రాయల్ అన్నారు. దీనిలో భాగంగా గురువారం ఆ బ్యాంకు ఉద్యోగులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం యుద్ధ సైనికునిల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతీ ఏడాది బ్యాంకు లాభాలను ఆర్జిస్తున్నప్పటికీ, ఉద్యోగులకు తగిన జీతభత్యాల సవరణ జరగకపోవడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆకుల సతీష్ కుమార్ తిరుపతి కోఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ జయచంద్ర రెడ్డిని ఫోన్ ద్వారా సంప్రదించి సమస్యను పరిష్కరించే దిశగా చర్చలు జరిపారు.

# కైలాస ధామంకు కొత్తపాటి సోదరుల వితరణ

***చంద్రగిరి, మార్చి 26 ప్రభాతవార్త:*** కైలాస ధామంకు తమవంతు సాయమందించడానికి నరశింగాపురంకు చెందిన కొత్తపాటి సోదరులు ముందుకొచ్చారు. ఆ మేరకు కొత్తపాటి ఈశ్వర్ రెడ్డి, కొత్తపాటి మాదవరెడ్డి, కొత్తపాటి సుందరరామిరెడ్డి గురువారం ఎంఎల్‌ఏ పులివర్తి నానికి రూ. 50,116/-లు చెక్‌ను అందజేశారు. ఈసందర్భంగా ఎంఎల్‌ఏ పులివర్తి నాని, కైలాస ధామం కమిటీ అధ్యక్షుడు వీరంగారి రమేష్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు నాయుడు వారికి అభినందనలు తెలిపారు.



# మద్యం సేవించి వాహనం నడిపితే కఠినమైన చర్యలు



***నాగలాపురం, మార్చి 26 ప్రభాతవార్త:*** రోడ్డు ప్రమాదాలను నివారించడం, ప్రజల భద్రతను కాపాడుటకు నాగలాపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్‌డ్రైవ్‌పై ప్రత్యేక తనిఖీలు నిరంతరం నిర్వహించబడు తున్నాయి. ప్రస్తుత నెలలో నాగలాపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో మొత్తం 18 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి. అందులో 16 మంది నిందితులు న్యాయస్థానంలో దోషులుగా తేలి ప్రతి ఒక్కరికి రూ.10 వేలు చొప్పున జరిమానా విధించగా మొత్తం రూ.1,60,000 జరిమానా వసూలు చేశారు. మిగిలిన 2 మంది నిందితులను అరెస్టు చేసి ఒకరిని 3 రోజుల పాటు, మరొకరిని 5 రోజుల పాటు రిమాండ్‌కు పంపించారన్నారు. మద్యం సేవించి వాహనం నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, తక్షణ అరెస్టు, జరిమానా, జైలు శిక్ష విధించబడుతుందని నాగలాపురం పోలీసులు హెచ్చరించారు. ప్రజలు మద్యం సేవించి వాహనం నడపకుండా పోలీసులకు సహకరించి తమ భద్రతతో పాటు ఇతరుల భద్రతను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఏఎస్ఐ షణ్ముగం, కానిస్టేబుల్ దివాకర్, సాయి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# కేశవపురంలో తాగునీటి పరిష్కారానికి చర్యలు

విజయపురం, మార్చి 26 ప్రభాతవార్త:

మండలంలోని కేశవపురం, కోసలనగరంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. వేసవిలో రెండు గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉండడంతో గ్రామస్తులు ఎమ్మెల్యే భానుప్రకాష్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే జడ్పీసీఈవోని కోరడంతో వెంటనే నిధులు మంజూరు చేసి తాగునీటి సమస్యకు పరిష్కారం చూపారు. గురువారం గ్రామంలో బోరు వేసి మోటారు, పైపులైన్ సిద్ధం చేయడంతో ఈ విషయమై గ్రామస్తులు ఎమ్మెల్యేకి, ఎంఎస్ఎంఈ డైరెక్టర్ చినబాబుకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# తిరుపతి డివిజన్

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆరుద్ర పూజలు -ఊరందూరుకు సవారి ఉత్సవం



శ్రీకాళహస్తి,మార్చి 26 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో గురువారం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు. ఏడాదిలో ఒక సారి స్వామి అమ్మవార్లు అమ్మవారి పుట్టినిల్లు అయిన ఊరందూరు గ్రామానికి వెళ్ళటం ఆనవాయితి. ఈ ఉత్సవాన్ని స్థానికంగా సవారి ఉత్సవంగా పిలుస్తారు. ఈ నేపధ్యంలో ఉదయం ఆలయంలోని అలంకార మండపంలో స్వామి అమ్మవార్లను కన్నులుమిరుమిట్లు కొల్పునట్లు రాజేష్ గురుకుల్ అలంకరించారు. తరువాత అంగరంగ వైభవంగా మేళ తాళాలు మంగళ వాయిద్యాలతో సన్నిధి వీధి, పానగల్ మీదుగా భక్తుల హారతులందుకుంటూ ఊరందూరు గ్రామానికి తీసుకెళ్లారు.

**నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో పూజలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి అమ్మవార్లను ప్రతి ఏడాది ఒక రోజు స్వామి అమ్మవార్లను ఊరందూరు గ్రామానికి వెళ్ళి అక్కడ పూజలు అందుకోవటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో స్వామి అమ్మవార్లను ఊరందూరు గ్రామంలోని నీలకంఠేశ్వరస్వామి ఆలయంలోని అరుద్ర మండపంలో స్వామి అమ్మవార్లను కొలువు తీర్చి స్వామి అమ్మవార్లకు అభిషేకాలు, షోడషాభిషేకాలు నిర్వహించారు. తరువాత రక రకాల పూలతో అలంకరించి ధూపదీపనైవేద్యాలు అందించారు. ఈ ఉత్సవంలో ఊరందూరు వాసులే కాకుండా చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు హాజరై స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. విశేష హారతులం దించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుదీర్‌రెడ్డి స్వామి అమ్మవార్లు గ్రామానికి రాగా స్వాగతం పలుకుతూ పల్లకిలను మోసుకుంటూ ఆయానికి చేర్చారు. ఆయనతో పాటు ఆలయ కార్యనిర్వహాణాధి కారి బికె వెంకటేశులు ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్,దక్షిణామూర్తి గురుకుల్, వేదపండితులు అర్ధగిరి శర్మ ఊరందూరు గ్రామానికి చెందిన ఆలయాల పూజారి జనార్ధన్‌శర్మ, చిన్నఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్య గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

**పానగల్‌లో పండగ వాతావరణం:**

గురువారం అరుద్ర నక్షత్రం సందర్భంగా స్వామి అమ్మవార్లు ఊరందూరు గ్రామానికి వెళ్ళి పూజలందుకొని తిరుగు పయనంలో పానగల్‌ను పండగ వాతావరణం కల్పించారు. పానగల్ మొత్తం మామిడి తోరణాలు,అరటి చెట్లతో ముస్తాబు చేసారు.స్వామి అమ్మవార్లు రాక సందర్భంగా ఎంతో చక్కగా ఇంటింటి వాకిలి వద్ద ముగ్గులతో ముస్తాబు చేసారు. ఇంటింటి వద్ద స్వామి అమ్మవార్లకు మంగళహారతులందించారు.

## ప్రజా ఫిర్యాదులకు పెద్దపీట : ముక్కా రూపానంద రెడ్డి



రైల్వేకోడూరు రూరల్, మార్చి 26 ప్రభాతవార్త : రైల్వేకోడూరు నియోజకవర్గంలో ప్రజల నుండి వస్తున్న ఫిర్యాదులకు పెద్దపీట వేస్తున్నామని రైల్వేకోడూరు టిడిపి నాయకులు ముక్కా రూపనంద రెడ్డి అన్నారు. గురువారం రైల్వేకోడూరు మండలంలోని రాఘవరాజపురం లో ఉన్న టిడిపి కార్యాలయం నందు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైల్వేకోడూరు నియోజకవర్గం లోని పలు మండలాలకు చెందిన ప్రజా ఫిర్యాదులు రూపానంద రెడ్డి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోని పలు సమస్యలను కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన సందర్భంలో వాటిని పరిష్కరిస్తున్నామని ఆయన అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో ఉన్న సమస్యలన్నీ తమ దృష్టికి వస్తే వేగవంతముగా పరిష్కరించేందుకు శ్రీకారం చుట్టినట్లు ఆయన అన్నారు. ఇందులో తాగునీరు, విద్యుత్ సమస్యలు, మౌలిక వసతులు తదితర అంశాలపై ప్రజలకు సమస్య వచ్చిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేసి పరిష్కారాలను చూపుతున్నామని అన్నారు. అదేవిధంగా ప్రజలు కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్‌ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అర్జీదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైల్వేకోడూరు బీసీ సంఘం నాయకులు కమతం నాగరాజు, తల్లెం రమణారెడ్డి, గడికోట సుబ్బరాయుడు, చంద్రశేఖర్ రాజు, మైనార్టీ నాయకురాలు ముంతాజ్ మెహతాజ్ బేగం, పటాన్ మోల, సురపు రాజు పల్లి మాజీ సర్పంచ్ సుబ్బరాజు, డి కృష్ణంరాజు, అకేపాటి సుకుమార్ రెడ్డి, కె ఎస్ ఆర్ శివారెడ్డితో పాటు కూటమికి చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీరామనవమికి ముస్తాబౌతున్న మందిరాలు

### గ్రామాల్లో సందడే సందడి

(శ్రీకాళహస్తి - ప్రభాతవార్త)




దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తి పట్టణంలోనూ, పరిసర గ్రామాల్లో శ్రీరామమందిరాలు నవమి ఉత్సవాలకు ముస్తాబౌతున్నాయి.ఈ నెల 27 శ్రీరామనవమి కావటంతో గ్రామాల్లో సందడి నెలకొంది. అంతేకాక శ్రీకాళహస్తీశ్వరాలయంలో కూడా శ్రీరాముని కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు.ఈ ఏడాది కొత్త ఇఓ కొత్త ధర్మకర్తల మండలి చైర్మెన్ సారధ్యంలో ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఇందుకు ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు.ఆలయ ఇఓ బికె వవెంకటేశులు భారీ ఎత్తున నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నారు.ఈ మేరకు ఇఓ బికె వెంకటేశులు ఆలయాధికారులు,పోలీసులతో చర్చించారు.

**గ్రామాల్లో సందడే సందడి:**

సాధారణంగా శ్రీరామనవమి ఉత్సవాల్ని పట్టణంలోనే కాకుండా పల్లెల్లో కూడా అంగరంగవైభవంగా నిర్వహించటం ఆనవాయితి. ఒక్కొక్క మందిరం పరిధిలోని అన్ని కుటుంబాల వారు భాగస్వాములుగా ఉభయాల్ని అందించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో శ్రీరామనవమి అంటే పల్లెల్లో ఎక్కడ లేని సంబరాలు, పోటీలు పడి ఉత్సవాలు నిర్వహిస్తారు. ఒక్కక్క గ్రామంలో 15రోజుల వరకు శ్రీరామనవమి ఉత్సవాలు నిర్వహించటం ఆనవాయితి. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న నెహ్రూవీధిలోని శ్రీ పట్టాభిరామ మందిరంలో బ్రహ్మోత్సవాలుగా నిర్వహిస్తారు. ఇప్పటికే మందిరాన్ని శుభ్రం చేసి చలువ పందిళ్ళు వేశారు. శ్రీకాళహస్తి పట్టణంలో సుమారు 70 మందిరాలు ఉన్నాయి. ఒక్కొక్క మందిరంలో పురాతన కాలం నాటి సీతారామలక్ష్మణుల చిత్రపటాలున్నాయి. ఆ రోజుల్లోనే ఉభయదారులు చిత్రపటాల్లోని శ్రీరాముని చిత్రాల్ని బంగారు పూతతో తయారు చేయించుకున్నారు. వాటిని గుర్తించిన దొంగలు కొందరు చిత్రపటాల్ని తీసుకెళ్ళారు. ఇటీవల కాలంలో సన్నిధివీధి, గాంధీవీధి,వైష్ణవకోనేరు వద్ద శ్రీరామమందిరాలు జీర్ణోద్ధారణ గావించారు. ఉత్సవాల్ని ప్రతి వీధిలోనూ ఘనంగా నిర్వహించటం ఆనవాయితి. సన్నిధివీధి, అగ్రహారంలోని మందిరంలో భారీ ఎత్తున ఉత్సవాలు నిర్వహించటం జరుగుతుంది. దేవస్థానం సంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ సీతారాముల కళ్యాణాన్ని ప్రసన్న వరదరాజస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించే వారు. ఇదో పండగ వాతావరణం చోటు చేసుకునేది. ఇప్పటికే రామమందిరాలు ముస్తాబు అయ్యాయి.

**గ్రామాల్లో సందడే సందడి:**

శ్రీకాళహస్తి పరిసర గ్రామాల్లో శ్రీరామనవమిని ఎంతో ఘనంగా నిర్వహిస్తారు. ప్రతి గ్రామంలో రెండు మూడు రామమందిరాలుంటున్నాయి. ఇక్కడ ఉభయదారులు కూడా అధిక సంఖ్యలో ఉంటున్నారు. ప్రతి రోజూ రాత్రి వేళల్లో ఉభయదారులు పోటీలు పడి ఉత్సవాల్ని నిర్వహిస్తారు. కొన్ని గ్రామాల్లో 15 రోజుల పాటు ఉత్సవాల్ని నిర్వహిస్తారు. ఏ రోజు కా రోజు పోటీలు పడి సంబరాలు జరుపుతారు.ముఖ్యంగా పట్టాభిషేకం, కళ్యాణోత్సవం, వసంతోత్సవం అంటే పండగల కన్నా అత్యధిక ప్రాధాన్యత ఇస్తారు. శ్రీకాళహస్తిలోని రామమందిరాల్లో చిత్రపటాలుంటే సన్నిధివీధిలో సీతారామలక్ష్మణ భరత శత్రుఘ్నుల విగ్రహాల్ని తయారు చేసి పూజలు జరుపుతున్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పంపిణీ



పుల్లంపేట, మార్చి 26 ప్రభాతవార్త: మండల పరిధిలోని వత్తలూరు పంచాయతీలోని రాచపల్లి గ్రామనికి చెందిన వంకి రాజు అనసూయమ్మ కు గురువారం అన్నమయ్య జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు సాయి లోకేష్ ఆధ్వర్యంలో ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధిని మంజూరు చేయించి సుమారు 48984 రూపాయలను చెక్కును సాయి లోకేష్ చేతుల మీదుగా అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం వారికి ధైర్యాన్ని ఇచ్చి ప్రభుత్వం ద్వారా వచ్చే ఆర్థిక సహాయాన్ని వారికి అందజేయడంతో మనోధైర్యంతో ఉంటారని అన్నారు ఈ కార్యక్రమంలో పుల్లంపేట మండల బిజెపి పార్టీ సంచాలకుడు మనోహర్ రెడ్డి కంబాల శ్రీనివాసులు నరేంద్ర రాజు కృష్ణ యాదవ్ శంకర్ రాజు కత్తి శ్రీనివాసులు ఎల్లం రాజు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## హోటళ్లలో విజిలెన్స్ అధికారుల దాడులు



వి.కోట, మార్చి 26 ప్రభాతవార్త: స్థానికంగా ఉన్న పలు హోటళ్లపై గురువారం తిరుపతి విజిలెన్స్ అధికారులు దాడులు చేశారు. ప్రజలకు అందించే వంటగ్యాస్ సిలిండర్లను పక్కదారి పట్టిస్తున్నారన్న సమాచారంతో ఈ దాడులు చేపట్టారు. కుప్పం రోడ్డు, ప్రభుత్వాస్పత్రి ఎదురుగా ఉన్న హోటళ్లలో గృహావసరాల సిలిండర్లను వినియోగిస్తుండగా ఐదు సిలి ండర్లను సీజ్ చేసి స్వాధీనం చేసుకున్నారు. గ్యాస్ సిలిండర్లను ఏజెన్సీలు పక్కదారి పట్టిస్తున్నాయనే సమాచారంతో దాడులు జరిపినట్లు విజిలెన్స్ అధికారి రామా ంజనేయులు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా సిలిండర్లను ఎవరైనా వాడితే సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో విజిలెన్స్ అధికారి జయరాంరెడ్డి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాణిపాకం హుండీల ద్వారా 1.90 కోట్లు ఆదాయం



కాణిపాకం, మార్చి 26 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంకు హుండీ లెక్కింపు ద్వారా 1.90 కోట్లు రూపాయలు ఆదాయంగా వచ్చింది. గురువారం స్థానిక ఆస్థాన మండపంలో ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, ఛైర్మన్ మణినాయుడుల ఆధ్వర్యంలో ఆలయ హుండీలను లెక్కించారు. ఈసందర్భంగా 30 రోజులకు గాను హుండీల ద్వారా 1,90,12,047 రూపాయలు ఆదాయంగా లభించింది. అలాగే 87 గ్రాముల బంగారు, ఒక కిలో 100 గ్రాముల వెండి ఆదాయంగా వచ్చింది. అలాగే గోసంరక్షణ హుండీ ద్వారా 18,926 రూపాయలు ఆదాయంగా వచ్చింది. నిత్యాన్నదాన హుండీ ద్వారా 1,79,866 రూపాయలు ఆదాయంగా లభించింది. దీనితో పాటు 1,067 అమెరికా డాలర్లు, 115 ఆస్ట్రేలియా డాలర్లు,6 మలేషియా రింగిట్స్, 22 సింగపూర్ డాలర్లు,250 కెనడా డాలర్లు, 20 యూరో కరెన్సీ, 30 యూఏఈ దినార్స్,20 ఇంగ్లాండ్ ఫౌండ్స్ ఆదాయంగా వచ్చినట్లు ఆలయ ఈఓ పెంచల కిషోర్ తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ కమీషనర్ చిట్టెమ్మ,ఏఈఓలు ఎస్వీ. కృష్ణారెడ్డి,హరిమాధవరెడ్డి,ధనుంజయ, సీఎఫ్ఓ నాగేశ్వరరావు, సూపరెండెంట్‌లు కోదండపాణి, శ్రీధర్‌బాబు, కాణిపాకం యూనియన్ బ్యాంకు, ఆలయ సిబ్బంది, సేవకులు పాల్గొన్నారు.

## గణనాధుని దర్శించుకున్న రాష్ట్ర ఐఐసీ వైస్ ఛైర్మన్



కాణిపాకం, మార్చి 24 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐఐసీ(ఇండస్ట్రీస్ ఇన్‌ప్రాస్ట్రక్చర్)వైస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ అభిషిక్త్ కిషోర్ గురువారం కుటుంబ సమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. అలాగే ఆయనకు శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు.వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు.ఈకార్యక్రమంలో ఏఈఓ రవీంద్రబాబు,సూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ రవి, జిల్లా పరిశ్రమలశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జనగణనలో ఎన్యుమరేటర్లు, ఫీల్డ్ ట్రైనర్ల పాత్ర కీలకం

**- కలెక్టర్ సుమిత్‌కుమార్**



చిత్తూరు, మార్చి 26 ప్రభాతవార్త: జనగణన 2026-2027 నిర్వహణలో ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లు, ఫీల్డ్ ట్రైనర్ల పాత్ర కీలకమని కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో గురువారం చిత్తూరు నియోజకవర్గ ఫీల్డ్‌ట్రైనర్లకు జరిగిన శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ సుమిత్‌కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనగణన కార్యక్రమంలో ప్రతి అధికారికి కీలకపాత్ర వుంటుందన్నారు. మూడు రోజుల పాటు జరిగే శిక్షణా కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే శిక్షణలో పంపిణీ చేసిన పుస్తకంలోని ముఖ్యమైన అంశాలను పూర్తిగా అర్థం చేసుకోవాలన్నారు. పుస్తకంలో వున్న కాన్సెప్ట్‌లపై స్పష్టత వుంటే ఫీల్డ్‌లో పనిని సమర్థవంతంగా నిర్వహించవచ్చునన్నారు. స్కూల్ అసిస్టెంట్లు, విద్యాశాఖ సిబ్బంది విదులు నిర్వహించడంలో అనుభవం కలిగిన వారని, ప్రభుత్వం తీసుకువచ్చే విధానాలను సమర్థవంతంగా అమలు చేసే సామర్థ్యం వారిలో వుందని పేర్కొన్నారు. జనగణన సాధారణ ప్రక్రియ అయినప్పటికీ ఇది కాన్సెప్ట్ ఆధారిత కార్యక్రమం అన్నారు. ఒక వ్యక్తి నుండి గృహం, క్లస్టర్, గ్రామం, మండలం, నియోజకవర్గం, జిల్లా, రాష్ట్రం, దేశం వరకు సమాచారంను సమగ్రంగా నమోదు చేయడం జగగణనలో ముఖ్యమన్నారు. 'వ్యక్తి', 'గృహం' అనే రెండు ప్రధాన అంశాలపై స్పష్టత వుంటే జగనణన ప్రక్రియ సులభంగా నిర్వహించవచ్చునన్నారు. అధికారులు ప్రజలతో సమన్వయం పెంచుకుని వారి వివరాలు సేకరించే సమయంలో నమ్మకంను పెంపొందించుకోవాలన్నారు. శిక్షణ అనంతరం ఫీల్డ్‌స్థాయి సిబ్బంది తమ పరిధిలోని గ్రామాలు, కాలనీలు, గృహాలపై అవగాహన పెంపొందించుకుని సంబంధిత అధికారులను సమన్వయం కలిగి వుండాలని ఆదేశించారు. జగగణన కార్యక్రమంకు సమయం వుందని దీనిని దశల వారీగా ప్రణాళికా బద్దంగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్ హేమలత, మునిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి వేడుకలకు ఘన సన్నాహాలు

**-సీతారాముల కల్యాణం, పట్టాభిషేకం, హనుమంత వాహన సేవకు ఏర్పాట్లు పూర్తి**

తిరుపతి రూరల్, మార్చి 26 ప్రభాతవార్త: మండలంలోని తుమ్మలగుంట గ్రామం శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద శుక్రవారం జరగనున్న శ్రీరామ నవమి మహోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రతి సంవత్సరం వైభవంగా నిర్వహించే ఈ ఉత్సవాలను ఈసారి మరింత భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఉదయం 8 గంటలకు ముత్యాల తలంబ్రాలతో గ్రామోత్సవం నిర్వహించనుండగా, అనంతరం ఉదయం 9 గంటలకు శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవం ఘనంగా జరుగుతుంది. ఈ వేడుకలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, చెవిరెడ్డి లక్ష్మీ దంపతులతో పాటు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొననున్నారు.

**శాస్త్రోక్తంగా పట్టాభిషేకం:**

కళ్యాణోత్సవం అనంతరం ఉదయం 11 గంటలకు వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం నిర్వహిస్తారు. భక్తులకు ప్రత్యేకంగా అన్నదానం ఏర్పాటు చేశారు. రాత్రి 7 గంటలకు శ్రీసీతా సమేత రామ లక్ష్మణులు హనుమంత వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమివ్వనున్నారు. వేడుకలకు హాజరయ్యే భక్తులకు వడపప్పు, పానకం ప్రసాదంగా పంపిణీ చేయనున్నారు. భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉండటంతో తగిన సౌకర్యాలు కల్పించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## ముఖ్యమంత్రి పర్యటనలో అప్రమత్తంగా ఉండండి

**-కమిషనర్ మౌర్య**



తిరుపతి,మార్చి 26ప్రభాతవార్త: ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యట నలో అధికారులు అందరూ అప్రమతంగా ఉండాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య అధికారులను ఆదేశించారు. ఈ నెల 30న తిరుపతిలో జరగనున్న కార్యక్రమం లో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు. ఈ మేరకు గురువారం సాయంత్రం ఆయన పర్యటించనున్న ప్రాంతాల్లో ఏర్పాట్లను అధికారులతో కలసి కమిషనర్ పర్యటించారు. అన్ని మార్గాల్లో పారిశుద్ధం మెరుగ్గా చేపట్టాలని, బారికేడ్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే భద్రతా ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని పోలీస్ అధికారులకు సూచించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయం చేసుకుని ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట ట్రైనీ కలెక్టర్ రఘువంశీ, అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజనీర్ తులసికుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఎస్ .పి. భక్తవత్సలం, మేనేజర్ హాసీమ్, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్‌కు సన్మానం

తిరుపతి,మార్చి 26ప్రభాతవార్త: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో తిరుపతి ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి గైనిక్ విభాగం వద్ద రక్తనిధికేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఒసందర్భంగా గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్‌ను వైద్య విధానం మండలి చైర్మన్ డాక్టర్ శ్రీహరిరావు ,బిజెపి నాయకులు గుండాల గోపినాథ్‌రెడ్డి,లోక ప్రభాకర్ నాయుడు,,తొండమునాటి సుబ్రహ్మణ్యం రెడ్డి ఘనంగా సత్కరించారు.

## ఆర్ అగ్రహారంలో మెగా ఉచిత వైద్య శిబిరం



రేణిగుంట, మార్చి 26 ప్రభాతవార్త: రేణిగుంట మండలం ఆర్.అగ్రహారం గ్రామంలోని మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ ఆవరణలో గురువారం మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. తిరుపతి వాసన్ ఐ కేర్, రమేష్ ఐ కేర్ సంయుక్తంగా ఈ శిబిరాన్ని నిర్వహించాయిశిబిరాన్ని ప్రధానో పాధ్యాయుడు రవికుమార్ ప్రారంభించారు. స్వర్గీయ ముప్పవరపు వెంకటేశ్వరరావు, ఆదిలక్ష్మి చిత్రపటాలకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎం.వి.రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలామోహన్ కృష్ణ మాట్లాడుతూ నిరుపేదలకు కార్పొరేట్ వైద్య సేవలు అందించడమే లక్ష్యమని తెలిపారు.విద్యార్థులు, గ్రామస్తులకు సీజనల్ వ్యాధులు, చికెన్‌పాక్స్ నివారణకు హోమియో మందులు పంపిణీ చేశారు. అనంతరం కంటి పరీక్షలు నిర్వహించి, దృష్టిలోపం ఉన్నవారికి తక్కువ ధరకే కంటి అద్దాలు అందజేశారు. శుక్లాలు, కంటి పొరలు ఉన్నవారికి ఉచిత శస్త్రచికిత్సలు వాసన్ ఐ కేర్‌లో నిర్వహిస్తామని తెలిపారు.అలాగే వినికిడి పరీక్షలు నిర్వహించి చెవి సమస్యలపై అవగాహన కల్పించారు.ఈ శిబిరంలో గ్రామస్తులు, విద్యార్థులు, ఎం.వి.రావు ఫౌండేషన్ సభ్యులు, వైద్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జనవాసాల మధ్య సెల్ టవర్‌కు వ్యతిరేకంగా ఆందోళన



తిరుపతి రూరల్, మార్చి 26 ప్రభాతవార్త: జనవాసాల మధ్య సెల్ టవర్ ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ ధనలక్ష్మి నగర్‌లో స్థానికులు గురువారం తీవ్ర ఆందోళన చేపట్టారు. గాంధీపురం పరిధిలోని ధనలక్ష్మి నగర్‌లో ఓ ఇంటి పైభాగంలో సుమారు 65 అడుగుల ఎత్తులో ఎయిర్‌టెల్ సెల్ టవర్ నిర్మాణం చేపడుతున్నారని పేర్కొంటూ కాలనీవాసులు నిరసన వ్యక్తం చేశారు. ఇండ్ల మధ్య ఇలాంటి టవర్ నిర్మాణం ప్రజల ఆరోగ్యానికి ప్రమాదకరమని, ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు, వృద్ధులకు తీవ్ర అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశముందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఈ అంశంపై జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ దృష్టికి పీజీఆర్ఎస్ ద్వారా ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎయిర్‌టెల్ యాజమాన్యం నిబంధనలను పక్కనబెట్టి స్వలాభం కోసం సెల్ టవర్ ఏర్పాటు చేస్తున్నదని ఆరోపించిన ప్రజలు, అనధికారిక నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అధికార యంత్రాంగం కూడా దీనిపై కనీసం పట్టించుకోవడం లేదని విమర్శించారు. సెల్ టవర్ నుంచి వచ్చే రేడియేషన్ మానవాళికి ముప్పు అని పేర్కొంటూ, ఇలాంటి నిర్మాణాలు నివాస ప్రాంతాలకు దూరంగా మాత్రమే ఉండాలని స్థానికులు స్పష్టం చేశారు. ధనలక్ష్మి నగర్‌లో టవర్ ఏర్పాటు పనులను తక్షణమే నిలిపివేయకపోతే మరింత తీవ్ర స్థాయిలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో గాంధీపురం టిడిపి అధ్యక్షుడు ధన రాయల్ చంద్రశేఖర్, అశ్విని, సోమశేఖర్, శేఖర్, మునెమ్మ, రాజశేఖర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 550 ఉద్యోగాలకు అవకాశం...

## రేపు ఎస్వీయూలో జాబ్ మేళా

తిరుపతి విద్య,మార్చి 26 ప్రభాతవార్త: ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతకు మంచి అవకాశం లభించనుంది. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో శనివారం ఉదయం 10 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కార్యాలయ అధికారి టి. శ్రీనివాసులు తెలిపారు.పేరొందిన కంపెనీల ప్రతినిధులు పాల్గొని సుమారు 550 ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారని పేర్కొన్నారు. ఎస్సెస్సీ, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు పాల్గొనవచ్చని సూచించారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ, మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయం ఎంప్లాయిమెంట్ కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు.

## ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ






చిట్వేలి, మార్చి 26 ప్రభాతవార్త: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం గడిచిన ఏడాదికి సంబంధించి 20వ విడత సామాజిక తనిఖీలలో భాగంగా ఎంపీడీవో ప్రాంగణంలో గురువారం ప్రజా వేదిక నిర్వహించారు. కార్యక్రమానికి డ్వామా పిడి వెంకటరత్నం ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించారు. క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన సోషల్ ఆడిట్ బృందం పంచాయతీల వారీగా పనుల వివరాలను, గుర్తించిన లోపాలను చదివి వినిపించారు. ఇందులో ప్రధానంగా ఒకే కుటుంబంలో రెండు జాబ్ కార్డులు ఉండడం, బెడ్డింగ్ లేకుండా మినీ గోకులాల నిర్మాణాలు,అవి పూర్తికాకుండానే బిల్లుల మంజూరు, కందకాల పనులు దిగువున చెయ్యడం, మరియు మామిడి మొక్కల సాగులో మొక్కలు పూర్తిస్థాయిలో లేకపోవడం సంబంధిత తప్పిదాలను సోషల్ ఆడిట్ సిబ్బంది వివరించారు. వీటన్నింటినీ పై క్షేత్రస్థాయి సిబ్బందికి నోటీసులు జారీ చేయాలని, సూచించిన వ్యవధిలోపల వాటిని పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఏపీఓ నాగరాజుకు పిడి వెంకటరత్నం సూచించారు.202425 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి శ్రామికుల వేతనాల రూపంలో 7,46,98,580 రూపాయలు,సామాగ్రి రూపంలో 34,54,563 ఖర్చు చేయడం జరిగిందని,ఇందులో 81,794 రికవరీకి ఆదేశించామన్నారు.కాగా 2,60000 రూపాయల విలువ గల పనులకు పునఃపరిశీలనకు ఆదేశించినట్లు డ్వామా పిడి వెంకటరత్నం తెలిపారు. అయితే ఈ వేదికలో ప్రజల భాగస్వామ్యం తక్కువగా కనిపించింది.ఈ కార్యక్రమంలో అంబుడ్స్ పర్సన్ శ్రీరాములు, ఏపీడి ప్రతాప్, ఎస్ ఆర్ పి సూర్య, ఎంపీడీవో శ్రీనివాసులు, ఏపీవో నాగరాజు,మండల టిడిపి బాధ్యుడు కాకర్ల నాగార్జున, బాలు రామాంజనేయులు నాయుడు,మండల అధికారులు,పంచాయతీ సెక్రెటరీలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,ఇతర సచివాలయ,ఉపాధి సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.